



# విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 24-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 168 పేజీలు : 8 వెల : 1 రూపాయి





# ఎన్నికల హామీల వర్షం

### బాక్సైట్ తవ్వకాలు ఆగాయంటే
## వైకాపా పోరాట ఫలితమే



**వైకాపా అధికారంలోకి వస్తే సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి**

**మూడు జిల్లాల్లో సుడిగాలి పర్యటన**

**ఎన్నికల ప్రచార సభలలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**

పాడేరు: విశాఖ మన్యంలో బాక్సైట్ తవ్వకాలు ఆగాయంటే అది వైకాపా పోరాటాల ఫలితమేనని ఆ పార్టీ అధినేత జగన్ అన్నారు. మన్యంలో ఎప్పటికీ తవ్వకాలు జరగనివ్వనని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాడేరులో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వస్తే ప్రతి ఐటీడీఏ పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

**నవరత్నాలతో జీవితాలు బాగు..**

బెల్ట్‌షాపులు రద్దు చేస్తామని హామీ ఇచ్చి.. ప్రతి ఊర్లో బెల్ట్‌షాపులతో రాష్ట్రాన్ని తాగుడు

తరువాయి 2లో..

### ప్రజల ఆశీస్సులే
## నాకు శ్రీరామ రక్ష



**నన్ను చూసే రైతులు భూములిచ్చారు**

**కేసీఆర్ చేతిలో జగన్ కీలుబొమ్మ**

**హంతకుల గుండెల్లో నిద్రపోతా**

**పాలకొల్లు ఎన్నికల సభలో సీఎం చంద్రబాబు నాయుడు**

పాలకొల్లు: తనను చూసి రాజధానికి రైతులు భూములు ఇచ్చారని, అదే జగన్‌ను చూస్తే అసలు భూమి ఇచ్చేవారా? అని తెదేపా జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో జగన్ జుట్టు ఉందని, అందుకే ఆయన ఎలా ఆడిస్తే అలా ఆడుతున్నారని విమర్శించారు. లోటస్‌పాండ్‌లో ఉంటూ ఇద్దరూ కుట్రలు పన్నుతున్నారన్నారు. చివరికి అఫిడవిట్‌కు స్టాంప్ పేపర్లను కూడా జగన్ హైదరాబాద్‌లో కొన్నారని ఎద్దేవాచేశారు. మోదీ, కేసీఆర్ కుమ్మక్కై మనపైకి వస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా తననేమీ

తరువాయి 2లో..

### వైకాపా గెలిస్తే ఆంధ్రుల
## ఆత్మగౌరవం దెబ్బతిన్నట్టే

- వైకాపా గెలిస్తే కేసీఆర్ గెలిచినట్టే
- డబ్బుతో సంబంధం లేని రాజకీయాలు చేద్దాం
- పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిస్తాను
- జనసేన అధినేత పవన్ కల్యాణ్




నూజివీడు: తెరాస నేతలు చంద్రబాబుపై కోపంతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామంటున్నారని, ఇవ్వాలంటే వారు ఇక్కడకు వచ్చి పోటీ చేయాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సవాల్ చేశారు. కృష్ణా జిల్లా నూజివీడులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో వైకాపా గెలిస్తే కేసీఆర్ గెలిచినట్టేనని వ్యాఖ్యానించారు. వైకాపా అభ్యర్థి గెలిస్తే ఆంధ్రుల ఆత్మగౌరవం దెబ్బతిన్నట్టేనన్నారు. వరంగల్‌లో వైకాపా అధ్యక్షుడు జగన్‌ను తెరాస విద్యార్థి విభాగం వాళ్లు రాళ్లతో కొట్టి తరిమారని ఈ సందర్భంగా పవన్ గుర్తుచేశారు.

తరువాయి 2లో..

### కాంగ్రెస్‌ను గెలిపించండి
## ఆదాయ భరోసా ఇస్తాము

- ధనవంతులకే మోదీ చౌకీదార్
- అభివృద్ధి చెందే వ్యవస్థను తీసుకొస్తాం
- లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



పట్నా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. చౌకీదార్ (కాపలాదారుడు)గా ఉంటున్నది పేదవారికి కాదని, ధనవంతులకేనని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లోని పూర్ణియాలో కాంగ్రెస్

తరువాయి 2లో..

## నూతన నేవీ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ కరమ్‌బీర్ సింగ్



దిల్లీ: భారత నౌకా దళ నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కరమ్‌బీర్ సింగ్‌ను ప్రభుత్వం శనివారం నియమించింది. ప్రస్తుతం ఈయన తూర్పు నావికా దళంలో చీఫ్ ఫ్లాగ్ కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఈయన 24న నేవీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ రంగంలో ఈయనకు 36 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుత అధిపతి అడ్మిరల్ సునిల్ లంబా ఈ ఏడాది మే 31న పదవీ విరమణ పొందనున్నారు. లంబా 2016 మే 31న నావీ అధినేతగా బాధ్యతలు చేపట్టారు.

## కాంగ్రెస్ 24, ఎన్సీపీ 20 స్థానాల్లో పోటీ

ముంబయి: మహారాష్ట్రలో ఎన్డీఏకు వ్యతిరేకంగా ఏర్పాటైన మహాకూటమి సీట్ల సర్దుబాటు ఖరారైంది.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ చవాన్ శనివారం ఈ విషయంపై ప్రకటన చేశారు. సీట్ల సర్దుబాటులో భాగంగా కాంగ్రెస్ 24, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) 20 స్థానాల్లో పోటీ చేస్తాయని వెల్లడించారు.

అలాగే, తమ కూటమిలోని స్వాభిమాని షెత్కారీ సంఘటన్ రెండు స్థానాల్లో, బహుజన్ వికాస్ ఆఘాడీ, యువ స్వాభిమాన్ పక్ష ఒక్కో స్థానాల చొప్పున పోటీ చేస్తాయని వివరించారు.

మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మరోవైపు, రాష్ట్రంలో భాజపా, శివసేనల మధ్య ఇప్పటికే పొత్తు కుదిరిన విషయం తెలిసిందే.

కాగా, కాంగ్రెస్, ఎన్సీపీ మధ్య పొత్తులపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయి. సీట్ల సర్దుబాటుపై చాలా ఆలస్యం జరిగింది. చర్చల్లో కొన్ని స్థానాలపై నిర్ణయం తీసుకోవడంలో ఇరు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరట్లేదని ప్రచారం జరిగింది. ఈ విషయంపై పలుసార్లు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఎన్సీపీ నేత శరద్ పవార్ చర్చలు జరిపారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 4, కాంగ్రెస్ పార్టీ 2 స్థానాల్లో గెలుపొందాయి. స్వాభిమాన్ పక్ష ఒక్క స్థానంలో గెలుపొందింది. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు భారతీయ జనతా పార్టీ 23, శివసేన 18 సీట్లు గెలుచుకున్నాయి.

## భాజపా నాలుగో జాబితా విడుదల

దిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నాలుగో జాబితాను భారతీయ జనతా పార్టీ శనివారం విడుదల చేసింది. తెలంగాణ, కేరళ, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో పోటీ చేసే 11 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇప్పటికే తెలంగాణలోని 10 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారుచేసిన భాజపా.. నేడు మరో ఆరు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. మెదక్ లోక్‌సభ స్థానంలో మాత్రం భాజపా ఇంకా తమ అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఊహించినట్లుగానే చేవెళ్ల నియోజకవర్గం నుంచి బి. జనార్ధన్‌రెడ్డిని భాజపా బరిలోకి దింపింది. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గత ఎన్నికల్లో తెరాసలో గెలిచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. రానున్న ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దిగుతున్నారు. మరోవైపు విశ్వేశ్వర్‌రెడ్డికి పోటీగా.. తెరాస వ్యాపారవేత్త గడ్డం రంజిత్ రెడ్డిని పోటీకి నిలబెట్టింది. దీంతో చేవెళ్లలో త్రిముఖ పోరు నెలకొంది.

**భాజపా నాలుగో జాబితాలోని అభ్యర్థులు వీరే..**

**తెలంగాణ:**

అదిలాబాద్

సోయం బాబు రావు

పెద్దపల్లి

ఎస్ కుమార్

తరువాయి 2లో..

## పవన్ పద్ధతిగా మాట్లాడటం నేర్చుకో..

- కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టొద్దు
- వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ



హైదరాబాద్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ సూచించారు. రాజకీయ లబ్ధికోసమే పవన్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండి పడ్డారు. పవన్ కళ్యాణ్‌లా ఊసరవెల్లిలా తాము మారలేమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ సోదరుడు నాగబాబు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తన ఓటు టీఆర్ఎస్‌కు వేశానని స్వయంగా చెప్పినట్లు పేర్కొన్నారు. ఎవరు ఎవరితో కుమ్మక్కయ్యారు, ఎవరు టీఆర్ఎస్ గెలవాలని కోరుకున్నారంటూ ప్రశ్నించారు.

ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు హత్యారాజకీయాల్లో ఆరితేరారని, సొంత మామనే వెన్నుపోటు పొడిచారంటూ దుయ్యబట్టారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి పది రోజులైనా నిందితులను కనిపెట్టకపోవటం

తరువాయి 2లో..






# ఐఎన్‌టిఎస్‌ఒ ఒలింపియాడ్లో శ్రీ చైతన్య సంచలనం



విశాఖపట్నం: దేశవ్యాప్తంగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇటీవల జరిగిన ×ఛీూూ (ఇండియన్ నేషనల్ టేలెంట్ సర్చ్ ఒలంపియాడ్) 2019 పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు రికార్డ్ స్థాయిలో అత్యధిక ర్యాంకులను మరియు గోల్డ్ మెడల్స్ ను సాధించి చరిత్ర సృష్టించారు. ఇందులో భాగంగా శ్రీచైతన్య స్కల్, రామ్నగర్ బ్రాంచ్ నందు నిర్వహించిన అభినందన సభకు ఎస్.హెచ్. పాషా ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ మంచి విద్యను అందిస్తున్న నెం.1 స్కూల్ శ్రీచైతన్య స్కూల్ అని కొనియాడారు. విద్యార్థులు ఇటువంటి కాంపిటీటివ్ పరీక్షలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న శ్రీచైతన్య మేనేజ్మెంటును ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మొత్తంగా వైజాగ్ జోన్ నుండి 14 లాప్టాప్లు, 12 ట్యాబ్లు, 16 వాళ్లతో పాటు దాదాపు 264 స్పెషల్ బహుమతులు, 1206 బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారని మరియు దేశవ్యాప్తంగా 101 ల్యాప్టాప్లు, 168 ట్యాబ్లు, 265 వాళ్లతో పాటు 3624 బహుమతులు సాధించారని, మరే ఇతర విద్యాసంస్థా ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించలేదని, ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో శ్రీచైతన్యయే నెం.1 అని మరోమారు నిరూపించిందని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్ర ఎ.జి.ఎమ్. -ఎమ్.వి.సురేష్ తెలిపారు.

ఈ ఫలితాల ద్వారా INTSO చరిత్రలోనే శ్రీచైతన్య విజయ పతాకం అత్యున్నత స్థాయిలో ఎగురుతున్నదని, శ్రీచైతన్య స్కూల్ యొక్క ప్రత్యేక అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రోలెవెల్ టీచింగ్ సిస్టమ్ మరియు అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఈ విజయాలు సాధ్యమయ్యాయని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డా బి.ఎస్.రావు గారు తెలిపారు. అంతే కాకుండా ఇటీవల విడుదలైన కొన్ని ప్రతిష్టాత్మకమైన ఒలింపియాడ్లలో శ్రీచైతన్య అగ్రస్థానాన్ని సాధించిందని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ తెలుపుతూ ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ అభినందన సభలో విశాఖపట్నం రీజనల్ ఇన్ ఛార్జ్ వై.ఆశిబాబు ప్రిన్సిపాల్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారం ప్రారంభించిన సీతారాం



అనకాపల్లి : జై అనకాపల్లి సేన అనే నినాదంతో సోమవారం ఉదయం అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న కొణతాల సీతారాం శనివారం తన ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఆయన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర పాలెం ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తనపోటీ వెనుక గల కారణాలను, రాజకీయ లక్ష్యాలను వివరించారు. తదుపరి కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో సీతారాముల ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే తుమ్మపాల గ్రామంలో తన సొంత నిధులతో గత రెండు నెలల క్రితం నుంచి రూపుదిద్దుకుంటున్న శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆ గ్రామంలో కూడా ప్రచారం నిర్వహించారు.

# అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేస్తా

## వైసీపీ అభ్యర్థి ఉమాశంకరగణేష్



గొలుగొండ : అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపుతామని నర్సీపట్నం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. మండలంలో శనివారం నాగాపురం, కుమారపురం, పాతకేడి పేట, కొంగసింగి గ్రామాలలో గణేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందా రన్నారు. అనంతరం సంక్షస్త్రమ పథకాలను అమలు చేయడంలో టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తిరిగి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధ్యక్షులు వైయస్.జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. వైసిపి పథకాలతో పాటు కొత్తగా నవరత్నాల పథకాలను రూపొందించారని, ఈ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పాటునందిస్తాయన్నారు. రాజన్న రాజ్యం కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపుండ్డి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు చిటికెల భాస్కర్ నాయుడు, లెక్కల సత్యనారాయణ, కిలపర్తి పెద్దిరాజు, చింతల బుల్లి ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు మాకి రెడ్డి రామకృష్ణ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల మంచిలి రఘురాం, నల్లబెల్లి శ్రీనివాసరావులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో పార్టీల ప్రచార హోరు

పెద్దాపురం: రానున్న సాధారణ ఎన్నికల బరిలో పెద్దాపురం నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో ప్రధానంగా తెలుగుదేశం, వైయస్ఆర్‌సీపీల మధ్య పోరు అధికంగా కనిపిస్తున్నది. అధికార తెలుగుదేశం పార్టీ తరుపున బరిలో ఉన్న చినరాజప్పకు, ప్రతిపక్ష వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి తోట వాణీల మధ్య పోటా పోటీ ప్రచారం సాగుతున్నది.

ఇంతవరకు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు చెప్పబడుతున్న చినరాజప్పకు ప్రజల ఆదరాభిమానాలు ప్రదర్శిస్తున్నారు. అయితే వంద సం॥ల చరిత్ర కలిగిన పెద్దాపురం పురపాలికలో ప్రప్రధమంగా ఒక మహిళ శాసనసభకు, ప్రతిపక్షం నుండి పోటీలో ఉండడం, దానికి తోడు భర్త, కాకినాడ పార్లమెంటు సభ్యుడు తోట నరసింహం కావడం ఆమెకు కలిసిరావచ్చునని అంటున్నారు. దీనితో పాటు వాణికి పెద్దాపురం పరిసర గ్రామాలలో అధిక సంఖ్యలో బంధువర్గం అధికంగా వుండడంతో పాటు, ఆమె ప్రచారంలో మహిళలు అధికంగా పాల్గొని ప్రచారం చేయడంతో వైయస్ఆర్‌సీపీ ప్రజలను ఆకర్షిస్తుందని అంటున్నారు. ఇరువర్గాలు నియోజకవర్గంలో పోటా పోటీగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో రానున్న రోజులలో ఏ పార్టీకి ప్రజలు పట్టం కడతారోనన్న చర్చ పట్టణంలో కొనసాగుతున్నది.

# విజయరామరాజుపేటలో పీలా ప్రచారం



అనకాపల్లి : పట్టణంలో విజయరామరాజుపేట పరిధిలో ఉన్న 33, 34 వార్డుల్లో తెలుగుదేశంపార్టీ అనకాపల్లి నియోజకవర్గ అభ్యర్థి పీలా గోవిందసత్యనారాయణ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి తెలుగుదేశంచేసిన కృషిని గుర్తించాలని కోరారు.

రెండు కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం ఈ ప్రాంత ప్రజల కోసం నిర్మించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం అందించిందన్నారు. ఉదయం 7 గంటలకు ఈ ప్రచారం ప్రారంభమైంది. పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. బొలిశెట్టి శ్రీనివాస రావు, సత్యనారాయణ కొణతాల వెంకటరావు, దొడ్డి రమణ, దాడి జగన్, నారాయణరావు, బొబ్బిలి గోవింద, గుత్తా ప్రభాకరచౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 21న ఉచిత ఖత్నా మెడికల్ క్యాంపు

విశాఖపట్నం : ముస్లిం యంగ్‌మేన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21వతేదీన ఉచిత ఖత్నా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు గౌరవ అధ్యక్షుడు చిన అబ్దుల్ రెహమాన్ అన్నారు. సత్యనారాయణ జంక్షన్ దరి స్క్రాప్ మార్కెట్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21వతేదీ ఆదివారం మనోరమ థియేటర్ ఎదురుగా వున్న దిడ్డి జగన్నాథ కల్యాణ మండపంలో ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన అప్లికేషన్ ఫారాలు మార్చి 23వతేదీ నుండి బౌడరా రోడ్డు, స్క్రాప్ మార్కెట్ గాజుల వీధి చిన్న రెహమాన్ దుకాణం వద్ద లభిస్తాయని అన్నారు. మరిన్ని వివరాలకు 9247483559, 9440186461 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎండీ జాకీర్, ఫజుల్లాల్ ఫైజర్ రెహమాన్, నౌషద్, నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లామెట్టలో నీరు పంపిణీ

భీమునిపట్నం : తగరపువలస, బంగ్లామెట్ట వాసులకు నీరు లేక పోవడం తో గర్రే సధానంద మేనమామ కీ.శే. దుర్గాసి రమేష్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మంచినీటి రథంలో వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ వారి ఆధ్వర్యంలో మంచినీటి ని ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు కోర్డినేటర్ వెంపాడ శ్రీనివాసరెడ్డి, బంగ్లామెట్ట రామలక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# గవరపాలెంలో వైసీపీ ఇంటింటి ప్రచారం



అనకాపల్లి : అవినీతి అక్రమాలకు ప్రోత్సహిస్తున్న చంద్రబాబునాయుడుకు ఓటు వేస్తే ప్రజలు మన రాష్ట్రాన్ని మరొకసారి తాకట్టు పెట్టినట్టేనని, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం గవరపాలెం 25 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా సత్యవతమ్మ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా డాక్టర్‌గా ప్రజలకు ఎంతో ఆరోగ్య సేవలు, వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. చంద్రబాబు అరాచకాలు రోజు రోజుకు పెచ్చిమీరిపోతున్నాయని, అవినీతి అక్రమాలకు ప్రోత్సహిస్తున్న నాయకులకు తెలుగుదేశంపార్టీ సీట్లు ఇచ్చి, మరొక సారి ముఖ్యమంత్రి పీఠం అదిరోహించాలని, చంద్రబాబుచేస్తున్న కుయుత్తులను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మరొక సారి చంద్రబాబుకు ఓటు వేస్తే వారి కన్నుతో వారే పొడుచుకున్నావారవుతారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష అని, నవరత్నాల ద్వారా ప్రజలకు మెలైన అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నదే, జగన్ ఆకాంక్ష. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మేజార్టీతో గెలిపించాలని, ఆమె కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉన్నత ఉద్దేశ్యంతో ఎన్నికల బరిలో ఉన్నారని, ప్రజలకు సేవ చేయాలనే దృక్పదంతో జగన్ ముఖ్యమంత్రి కావాలన్నదే ప్రజలు ఉద్దేశ్యమని, రాష్ట్రంలో చంద్రబాబు రాక్షస పాలనకు చమరగీతం పాడాలని, ఎన్నికలలో మంచినీళ్లులా డబ్బు ఖర్చుపెడుతూ ప్రజలను మభ్బిపెడుతూ ఎన్నికలలో గెలవాలని, పథకాలు వేస్తున్నారని, నాలుగున్నరేళ్లు నిద్రావస్తలో ఉన్న చంద్రబాబు ఎన్నికలలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించుకోవడానికి చంద్రబాబు ఉవ్విళ్లు ఆడుతున్నారని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పార్టీ నాయకులు దాడి రత్నాకర్, దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, ఆళ్ల నాగేశ్వరరావు, కోరిబిల్లి పరి, జాజుల రమేష్, సూరిశెట్టి రమణఅప్పారావు, బొడ్డేడ అప్పారావు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## బ్రాక్జెట్ తవ్వకాలు ఆగాయంటే వైకాపా పోరాట ఫలితమే

ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని జగన్ వ్యాఖ్యానించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేయడంలో చంద్రబాబే నెంబర్‌వన్ అని దుయ్యబట్టారు. ధర్మరాజుకి ధర్మాన్ని.. హరిశ్చంద్రుడికి సత్యాన్ని తానే నేర్పానంటూ చంద్రబాబు పేర్కొంటారని జగన్ ఎద్దేవా చేశారు. ఆస్తులు అమ్ముకుంటే తప్ప పిల్లల్ని చదివించలేని విధంగా ప్రస్తుత పరిస్థితి ఉందన్నారు. డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తానని గత ఎన్నికల్లో తెదేపా హామీ ఇచ్చినా దాన్ని అమలు చేయలేదన్నారు. వైకాపా అధికారంలోకి వస్తే నవరత్నాల్లోని అన్ని హామీలను నెరవేరుస్తామని.. వాటితో ప్రజల జీవితాలు బాగుపడతాయని జగన్ చెప్పారు.

రాజన్న రాజ్యం వైకాపాతోనే సాధ్యం

దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి అందించిన సుపరిపాలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిఠాపురం ప్రచార సభలో వైయస్సార్సీపి అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలుకాని హామీలతో ప్రజలు గతంలోలాగ మోసపోవద్దని మనందరి ప్రభుత్వం రాగానే చదువుకుంటున్న ప్రతి విద్యార్థి కుటుంబానికి రూ.15వేలు ప్రోత్సాహకం అందిస్తామని, ప్రతీ రైతుకు రూ.12వేలు నుంచి రూ.50వేలు వరకూ రుణసౌకర్యం అందిస్తానని, ప్రతీ డ్వాక్రా మహిళకు ఏడాడికి రూ.75వేలు వడ్డీలేని రుణం అందిస్తానని, రైతుల ముఖాల్లో చిరునవ్వును చిందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దివంగతనేత వై.యస్.ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ మరెంతగానో అభివృద్ధిచేసి ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తానన్నారు. జగన్ సభ ప్రారంభం నుండి ముగిసేంత వరకూ జగన్ సియం అంటూ నినాదాలు చేయడం కొసమెరుపు. సభ అనంతరం పలువురు నాయకులు, మాజీ జెడ్పీటిసిలు, ఎంపీటిసిలు, సర్పంచులు జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడింది

గడిచిన ఐదేళ్ల తెదేపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలోని కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి రూ. 2,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించిన చంద్రబాబు ఐదేళ్ల కాలంపాటు యువతను మోసం చేశారని విమర్శించారు. మద్యం దుకాణాలను తొలగిస్తానని ప్రమాణ స్వీకారం చేసిన రోజున చెప్పిన బాబు ప్రతి వాడ మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతినిచ్చారని ఆరోపించారు. ఇన్నేళ్లపాటు తెదేపా ప్రభుత్వం రైతు రుణ మాఫీ పేరుతో కాలం గడిపిందని వివరించారు.

ఈ సందర్భంగా పలాస ఎమ్మెల్యే అభ్యర్థి డా. అప్పల రాజు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి డి. శ్రీనివాసరావులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులే నాకు శ్రీరామ రక్ష

చేయలేరన్నారు. తెలంగాణలో కేసీఆర్ హిట్లర్ మాదిరిగా తయారయ్యారని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా కాపాడుకునే సత్తా ఉందన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్యతో తనకు సంబంధం ఉందన్నట్టు వైకాపా నేతలు మాట్లాడటం మొదలు పెట్టారని చంద్రబాబు మండిపడ్డారు. తాము హత్యలు చేయబోమని.. హత్యలు చేసిన వారి గుండెల్లో నిద్రపోతానని హెచ్చరించారు. ప్రజల ఆశీస్సులే తనకు శ్రీరామ రక్ష అన్నారు. 32 కేసులు పెట్టుకొని జగన్ ఏమీ ఎరగనట్టు నటిస్తున్నారని విమర్శించారు. జనసేన నేత లక్ష్మీనారాయణ ప్రజల్లో చైతన్యం తేవాలనుకుంటే.. జగన్ కేసులను బయటపెట్టాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబు ప్రసంగించారు.

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. కుటుంబ పెద్దగా బాధ్యతతో ప్రవర్తించా. పెద్ద కుమారుడిగా ఉంటానని చెప్పా. చేసి చూపించా. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావడం నా బాధ్యత. కష్టపడి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తే ఆంధ్రావాళ్లు ద్రోహులని ప్రచారం చేశారు. ఆస్తులను లాక్కుని ఇక్కడికి పంపించారు. ఆస్తుల్లో వాటా ఇవ్వలేదు. అయినా సహించాం. తెలంగాణలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కడున్నాయి? ఇక్కడ మేం కట్టిన ఇళ్లు చూడండి. రైతులకు తెలంగాణ లక్ష రూపాయలు చేస్తే మనం లక్షన్నర మాఫీ చేశాం. నాలుగో, ఐదో విడత రుణమాఫీ సొమ్మును ఎన్నికల్లోపు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులను కూడా ఆదుకుంటున్నాం. పేదల పెళ్లిళ్ల బాధ్యత కూడా తీసుకున్నా. రూ.5కే భోజనం అందిస్తున్నా అని చెప్పారు.

కేసీఆర్ వస్తే సన్మానిద్దామనుకున్నా

మన వేలితో మన కన్నునే పొడవాలని కేసీఆర్ అనుకుంటున్నారని.. ఆయన ఆటలు ఏపీలో సాగనివ్వనని చంద్రబాబు మండిపడ్డారు. రిటర్న్ గిఫ్ట్ ఇస్తాంటూ కేసీఆర్ అన్నారని.. ఆయన ఏపీకి వస్తే సన్మానించాలని అనుకున్నానంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేసీఆర్, మోదీ, జగన్ ముసుగులు తీసి రావాలని.. ముగ్గురి కథ ప్రజలే తేలుస్తారన్నారు. పెత్తనం చేయాలని చూస్తే ఆంధ్రా ప్రజలు చేతకాని వాళ్లు కాదని అన్నారు. కరుడుగట్టిన నేరస్థుడికి ఓటేస్తారా? అనే విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలని చెప్పారు.

## వైకాపా గెలిస్తే ఆంధ్రుల ఆత్మగౌరవం దెబ్బతిన్నట్టే

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పౌరుషం లేదా? తెలంగాణ నేతలకు బానిసలమా? అంటూ మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా ఐదేళ్ల పాటు ఏమీ చేయని జగన్.. ముఖ్యమంత్రి అయితే ఇంకేం చేస్తారని నిలదీశారు. నూజివీడును ప్రముఖ పర్యాటక ప్రాంతంగా మారుస్తామని హామీ ఇచ్చారు. నూజివీడులో అంతర్జాతీయ మామిడి పండుగ చేద్దామని, స్పెయిన్‌లో టమాటో పండుగలా నూజివీడు అంటే మామిడి పళ్లు గుర్తుకు రావాలని అన్నారు. జనసేన అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలకు డొక్కా సీతమ్మ, కందుకూరి, కాటన్ దొర, అంబేడ్కర్ వంటి మహనీయుల పేర్లు పెడతామని చెప్పారు. తన పేరుపై భవిష్యత్తులో ఒక్క పథకం పేరు కూడా ఉండబోదని చెప్పారు. డబ్బుతో సంబంధం లేని రాజకీయాలు చేద్దాం రండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకే జనసేన పుట్టిందని పవన్ అన్నారు. జగన్ ఐదుగురితో ఎన్నికల ఖర్చు పెట్టించి ఒక్కరికి టికెట్ ఇస్తారని విమర్శించారు. అభ్యర్థులను చెరకు రసం పిండినట్టు పిండుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతకు పాదయాత్ర పేరుతో రోడ్లమీద తిరగడమే తెలుసని.. శాసనసభకు వెళ్లడంలో ఆయన విఫలమయ్యారని ధ్వజమెత్తారు. పరిశ్రమలు రావాలంటే వాటాలు అడిగే పరిస్థితి వైకాపా నేతలదని మండిపడ్డారు. నూజివీడును పులివెందుల నుంచి ఆపరేట్ చేసే దౌర్భాగ్యం ఇక్కడి ప్రజలకు రాకూడదన్నారు. కేసీఆర్ కనుసైగలతో నడిచే జగన్‌లాంటి నేతను కాదన్నారు. వైకాపాను గెలిపిస్తే మనల్ని ద్రోహులని తిట్టిన తెరాసను గెలిపించినట్టేనని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి..

పార్టీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చాలా హామీలు ఇచ్చారు. కానీ, వాటిల్లో ఏవీ అమలు చేయలేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మేము కనీస ఆదాయ భరోసాను ఇస్తాము. నేను ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నాను. మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్‌లో రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చాను.. దాన్ని అమలు చేశాము. ఎన్డీఏ ప్రభుత్వం.. నీరవ్ మోదీ, అనిల్ అంబానీ వంటి వారికి డబ్బులు ఇచ్చింది. మేము మాత్రం రైతులకు, కూలీలకు ఇస్తాం. చాలా మంది పారిశ్రామికవేత్తలకు చెందిన రుణాలను మోదీ మాఫీ చేశారు. కానీ, రైతు రుణమాఫీ మాత్రం చేయలేదు అని వ్యాఖ్యానించారు.

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు రక్షణ రంగ ఒప్పందం (రఫేల్) దక్కకుండా చేసి, ఆ ఒప్పందాన్ని రక్షణ రంగంలో ఎటువంటి అనుభవం లేని పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి ఇచ్చారు. ఆయనకే మోదీ చౌకీదార్‌గా పనిచేస్తున్నారు. పేద ప్రజలకు రక్షణగా చౌకీదార్లు లేరు. ఈ చౌకీదార్లు అంతా ధనవంతుల కోసమే పనిచేస్తున్నారు. చాలా మంది ఆర్థిక నేరస్తులు దేశం నుంచి తప్పించుకుని పారిపోయారు. ఇటువంటి ఘటనలను మనం చూస్తూనే ఉన్నాం. ఇంకా ఎన్నాళ్లు చూడాలి? భావజాలాలకు సంబంధించిన పోరాటం జరుగుతోంది. మనకు రెండు రకాల భావజాలాలు ఉన్న భారత్ అవసరం లేదు. అందరిని కలుపుకుని అభివృద్ధి చెందే వ్యవస్థను మేము తీసుకొస్తాం. దేశాన్ని ధనవంతుల వర్గం, పేదవారి వర్గంగా విడగొట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారు. సాధారణ ప్రజలను మోదీ మిత్రులారా అని పిలుస్తారు. కానీ, అనిల్ అంబానీ, మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీలాంటి వారిని మాత్రం సోదరులారా అని పిలుస్తారు అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## పవన్ పద్ధతిగా మాట్లాడటం నేర్చుకో..

ప్రభుత్వ వైఫల్యంగా పేర్కొన్నారు. పవన్ ప్రశ్నించాల్సింది ప్రతిపక్షాన్ని కాదని, అధికార పార్టీనని చెప్పారు. ఐదేళ్లలో చంద్రబాబు రాష్ట్రాన్ని అవినీతిమయం చేశారని ఆరోపించారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఐదేళ్ల పాలన చూసి ఓటేయమని అడిగే దమ్ము బాబుకు ఉందా అన్ని ప్రశ్నించారు. ఆస్తులకోసం అన్నదమ్ములను చంపుకున్న చరిత్ర కళా వెంకట్రావుది అంటూ వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

## భాజపా నాలుగో జాబితా విడుదల

జహీరాబాద్ - బానాల లక్ష్మారెడ్డి, హైదరాబాద్ - భగవంత్ రావు, చేవెళ్ల - జనార్ధన్ రెడ్డి, ఖమ్మం - వాసుదేవ రావు, కేరళః పథనంతిట్ట - సురేంద్రన్, ఉత్తరప్రదేశ్:

నగీనా - యశ్వంత్, కైరానా - ప్రదీప్ చౌదరీ, బులంద్‌షహర్ - భోలా సింగ్,: పశ్చిమబెంగాల్ జాంగిపూర్ - మఫుజా ఖతూన్,

# నాసా ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్‌కు శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక



నర్సీపట్నంః అమెరికా వాషింగ్‌టన్‌లో అంతరిక్ష కేంద్రమైన నాసా ప్రయోగశాల వారు నిర్వహించే ఇంటర్‌నేషనల్ స్పేస్ డవలప్‌మెంట్ కాన్ఫరెన్స్(ఐఎస్‌డిసి)కు నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భూగ్రహంపై ప్రజానివాసానికి కష్టతరమైనప్పుడు అంతరిక్షంలో ఒక వేళ నివాసం ఉండాల్సి వస్తే దానికి అనుకూల వాతావరణ పరిస్థితులు సృష్టించడం అనే విషయంపై విద్యార్థులు చేసిన పరిశోధన వజ్రకవచం అనే అంశానికి గాను నాసా నుండి ఆహ్వానం వచ్చిందన్నారు. త్వరలో అమెరికాలో జరగబోయే ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్‌కు పాఠశాలలో తొమ్మిదవ తరగతికి చెందిన కె.సాహితి, కె.భారతి, 6వ తరగతికి చెందిన ఎన్.దుర్గాప్రశాంత్, ఎస్.హర్షిణి, ఎం.కీర్తనవల్లి, నాగవర్షిణి హాజరవుతున్నారని సంస్థ ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ తెలిపారు. నాసాకు ఎంపికైన విద్యార్థులకు ఉత్తరాంధ్ర ఏజిఎం సురేష్, డైరెక్టర్ సీమాచరణ్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ నాగమైథిలి, సత్యప్రభ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తమ నిర్ణయాన్ని లెక్క చేయకపోవడంతోనే పార్టీకి రాజీనామా

కొయ్యూరుః తమ నిర్ణయాన్ని లెక్కచేయకుండా పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థి బాలరాజుకు పాడేరు నియోజకవర్గాన్ని కేటాయించినందుకు నిరసనగా పార్టీకి రాజీనామా చేసినట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యులు బడుగు రమేష్, గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గోకిరి చిన్నారావు తెలిపారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ మండల పార్టీ నాయకత్వం అభిప్రాయంతో సంబంధం లేకుండా పార్టీ నిర్ణయం తీసుకోవడంతో మనస్థాపం చెంది రాజీనామా చేశామన్నారు. సిపిఐ చందాలు పార్టీగా అభివర్ణించిన జనసేన అభ్యర్థి బాలరాజుకు సహకరించడం మరింత బాధించిందన్నారు. తమ వెనుక ఉన్న కార్యకర్తలను కాపాడుకునే ఉద్దేశ్యంతో సిపిఐని వీడినట్లు చెప్పారు. పార్టీని వీడిన వారిలో సిపిఐ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ఎం.తాతారావు, గదబపాలెం, చీడిపాలెం మాజీ సర్పంచ్‌లు నీలాపు సూరిబాబు, లోతా జోగిరాజు ఉన్నారు.

# మైక్రో ఏక్షన్ ప్లాన్ ననుసరించి పారిశుధ్యం నిర్వహించండి

- ఇంటింటి నుండి చెత్త సేకరించిన చోట బిన్లను తొలగించండి
- రోడ్లపై, కాలువలు, గెడ్డలలో చెత్త వేయరాదు
- తడి-పొడి చెత్తను వేరుచేసి ఇచ్చేలా చూడండి
- బాధ్యతాయుతంగా నిర్దేశించిన విధులు నిర్వహించండి
- డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ బకాయిలు వసూలు చేయండి
- చెత్త సేకరణ సమయాలు తప్పనిసరిగా ప్రజలకు తెలియజేయండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: మైక్రో యాక్షన్ ప్లాన్ ననుసరించి పారిశుధ్యం నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాత్రి పారిశుధ్యం నిర్వహణ ఇంటింటి నుండి చెత్త సేకరణపై సమావేశం నిర్వహించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణను వాహనాలు ద్వారా సమర్థవంతంగా నిర్వహించిన తరువాతే బిన్లను తొలగించాలని పేర్కొన్నారు. రోడ్డుపై, కాలువలు, గెడ్డలులో చెత్త వెయకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని అభిలషించారు. ప్రజలు, అపార్ట్‌మెంట్ వాసులు తడి-పొడి చెత్తను వేరుచేసి కార్మికులకు ఇచ్చేలా చూడాలని పేర్కొన్నారు. వేరుచేసి ఇవ్వకపోతే చెత్తను రవాణా చేయవద్దని స్పష్టం చేశారు. ప్రతి అధికారి, కార్మికులు బాధ్యతాయుతంగా నిర్దేశించిన విధులను నిర్వర్తించాలని కోరారు. డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ బకాయిలను శతశాతం వసూలు చేయాలని పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్సులను వ్యాపారులకు జారీ చేసి వ్యాపార సంస్థలలో తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలని కోరారు. అదేవిధంగా చెత్త సేకరణ సమయాలు తప్పని సరిగా ప్రజలకు తెలియజెప్పాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యమని ప్రజలను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, టి.సకలారెడ్డి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ హేమంత్, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు హాజరైనారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నాతవరంః వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రసన్న చెప్పారు.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎండలు అధికంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా వృద్దులు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రాకూడదన్నారు. అలాగే ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లి పది గంటలకు పని ముగించుకునేలా చూసుకోవాలని చెప్పారు. ప్రతి అరగంటకు నీళ్లు కానీ, పల్చని మజ్జిగ తగాలన్నారు.

ఈ కాలంలో మాంసాహారం తక్కువగా తీసుకోవాలని, ఆయిల్‌తో కూడిన వంటలను తక్కువగా తినాలన్నారు. కాటన్ దుస్తులు, లేతవర్ణం గల, వదులుగా ఉన్న దుస్తులు ధరించడం మంచిదని చెప్పారు.

గ్రామాలలో సబ్ సెంటర్లలో ఆశ కార్యకర్తలు వద్ద ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు.

# విశాఖ లోక్ సభ సీటును మంత్రి రాజశేఖర్‌కు కేటాయించాలి

## ఐ.ఎన్.టి.యు.సి. డిమాండ్




డాబాగార్డెన్స్: కాంగ్రెస్ పార్టీ విశాఖ లోక్ సభ స్థానాన్ని ఐ.ఎన్. టి.యూ.సి.జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ కు కేటాయించాలని ఐ.ఎన్.టి.యూ.సి. జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్.కె.ఎస్.మోహన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక హోటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఐఎన్టియుసి చాలా ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తున్నదని, ఈ విషయాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం విశాఖ లోకసభ స్థానాన్ని తమ సంఘానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ కోల్పోయి జీవచ్ఛవంగా పడి ఉన్న కాలంలో నూతన ఉత్తేజాన్ని కల్పించడానికి,పార్టీ ని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న ఐ.ఎన్. టి.యూ.సి.ని అవమాన పరుస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయం అనాలోచితమని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 1800 ఓట్లు సంపాదించుకున్న పెడాడ రమణి కుమారి కి కాంగ్రెస్ ఎంపీ గా విశాఖలో సీటు ఇవ్వడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ముందుగా వాగ్దానం చేసినట్లు ఐ.ఎన్.టి.యూ.సి. నాయకులు మంత్రి రాజశేఖర్ కు సీటు ఇవ్వకుండా పార్టీ లో కింది స్థాయి క్యాడర్ లో ఉన్న వారికి ఎంపీ,ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం దుర్మార్గమన్నారు. ఐ.ఎన్.టి.యూ.సి. నాయకత్వం లో విశాఖలోని అన్ని పరిశ్రమలు,సంస్థల్లో లక్షలాదిమంది కార్మికులు సభ్యులుగా ఉండి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కోసం పని చేస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా అసంఘటిత రంగంలో ఐ.ఎన్.టి.యూ.సి. ఆధ్వర్యంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన విశాఖ లో అత్యధికంగా ప్రభుత్వ,, ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులే ఉన్నందున కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థానాన్ని ఐఎన్టియుసి సీనియర్ నాయకుడు మంత్రి రాజశేఖర్ కి కేటాయించాలని డిమాండ్ చేసారు.

కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన తప్పులే మరల చేయకుండా అనుబంధ సంస్థలను కలుపుకుని పోవాలని హితవు పలికారు. గతంలో నిర్వహించుకున్న సమావేశాల్లో యూనియన్ నేతలు విశాఖ పార్లమెంట్ స్థానాన్ని, రాజమండ్రి అసెంబ్లీ స్థానాన్ని ఐ.ఎన్.టి.యూ.సి నేతలకు కేటాయించాలని తీర్మానం చేశామని,ఈ తీర్మానాన్ని పిసిసి అధ్యక్షుడు రఘు వీరా రెడ్డి కి కూడా అందజేసినట్లు తెలిపారు. తమ డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే మరలా కాంగ్రెస్ పార్టీ వెనకబడి పోతుందని సున్నితంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు నాగభూషణం, రామచంద్ర రావు, వెంకట్రావు, రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన

రోలుగుంటః రసాయనిక ఎరువు వల్ల భూమిలోని సూక్ష్మ జీవరాశి, సేంద్రియ పదార్థం నశించి పొలాలు నిస్సారమైపోతాయని, ఈ దశలో భూమిని తిరిగి సారవంతం చేయాలంటే జీవామృతాల వినియోగంతోనే సాధ్యమని వ్యవసాయ క్లస్టర్ సీఆర్పీ విశ్వనాధం అన్నారు. శరభవరంలో ఆయన రైతులకు దేశీయ ఆవు మూత్రంతో జీవామృతాల తయారీపై అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయంలో ఎటువంటి ఎరువు వేయనవసరం లేదని, దేశీ లేదా నాటు ఆవు పేడ, మూత్రంతో తయారైన జీవామృతంలో కొన్ని కోట్ల సూక్ష్మజీవులు ఉంటాయన్నారు. అనంతరం జీవామృతం తయారీపై శిక్షణ ఇచ్చారు. ఒక డ్రమ్‌లో ఐదు నుంచి 10 లీటర్ల దేశవాళీ ఆవు మూత్రం, 10కిలోల దేశవాళీ పేట, 2కిలోల నల్లబెల్లం, 2కిలోల పప్పు దినుసులు, పిండి, పుట్టమట్టి, 200లీటర్ల నీరు పోసి కర్రతో కలుపుకోవాలన్నారు. రోజుకి రెండు లేదా మూడు సార్లు కలుపాలన్నారు. 48 గంటల తర్వాత జీవామృతం తయారు అవుతుందన్నారు. జీవామృతాన్ని అన్ని పంటలకు వినియోగించుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు సాంబమూర్తి, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, సత్యవతి పాల్గన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

రావికమతంః చోడవరం నియోజకవర్గం నుంచి తాను స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని వైసిపి జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, కొత్తకోట గ్రామ పంచాయతీ 59 బూత్ కమిటీ కన్వీనర్ మల్లేటి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి నిర్ణయించామన్నారు.

నాకు జిల్లాలో మంచి దళిత బహుజన నాయకుడిగా, అంబేద్కర్, పూలే సంఘ సేవకులుగా అంబేద్కర్ ఆలోచన విధానంలో పోరాటాల రాజుగా సుమారు 35 ఏళ్లుగా సమస్యలపై పాదయాత్రలు, సైకిల్ ర్యాలీలు, రిలే, ఆమరణ నిరాహారదీక్షలు చేస్తున్నానన్నారు. దివంగత నేత వైయస్.రాజశేఖరరెడ్డి, వైసిపి అధ్యక్షులు జగన్మోహనరెడ్డి, నియోజకవర్గ నాయకులు కరణం ధర్మశ్రీ అంటే తనకు అభిమానమన్నారు. వారి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గనడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 10వ తేదీన దళితులపై అగ్రవర్ణాల వారు 13 మంది దాడి చేసి కొట్టిన, ప్రాణాప్రాయంలో ఉన్న వారు 108 అంబులెన్స్‌లో నర్సీపట్నం అంబులెన్స్‌లో తరలించాలని చూస్తే అంబులెన్స్‌ను నిర్బంధించి పెట్రోల్ పోసి అందులో ఉన్న వారిని చంపడానికి సిద్ధపడ్డా సుమారు 52 మంది అగ్రవర్ణాలు వారిపై కేసు పెట్టి న్యాయం చేయాలని జరిగిన సంఘటనలో అధికార, ప్రతిపక్ష నాయకులు ఎవరూ రాకపోవడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. వైసిపి నాయకులు కూడా తమను పట్టించుకోలేదన్నారు. కావున తాను ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎం.శేషు,ప్రసాద్, గుడాల శాంతమ్మ, పి.రాజు, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 30 కుటుంబాలు వైసిపిలో చేరిక



నర్సీపట్నంః నాతవరం మండలం బెన్నవరం పంచాయతీ ములగపూడి గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు శనివారం వైసిపిలో చేరాయి. నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ఐదేళ్లు కష్టపడి పని చేశాం



విశాఖపట్నంః ఎమ్మెల్యేగా ఏసి రూంలకు అంకితం అయిపోకుండా ప్రజల కోసం ఐదేళ్లు కష్టపడి పని చేశామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ప్రజల చెప్పిన అన్నీ సమస్యలు పరిష్కరించామన్నారు. వారు అడిగిన అన్నీ అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. అందుకే ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లి ఓటు అడుగుతున్నామన్నారు. విశాఖ దక్షిణం, 44వ వార్డులో ఆయన శనివారం ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ఆయనకు జనాలు నీరాజనాలు పలికారు. హారతులతో ఆడపడుచులు ఘన స్వాగతం పలికారు. బాబూ కోలనీ, సెబాస్టియన్ కోలనీ, దయాల్ వీధి, గెడ్డ వీధి, పార్క్ వీధి తదితర ప్రాంతాల్లోనీ ప్రజలను కలుసుకున్నారు. కోట్లాది రూపాయలతో ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టామని, మరోమారు ఆశీస్సులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాలతో అన్నీవేళల్లో మీకు అందుబాటులో ఉన్నామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకులు జ్ఞానాపురాన్నీ భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశారని మండి పడ్డారు. అనేక ఏళ్ల పాటూ సమస్యలతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే సమస్యలపై దృష్టిపెట్టామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించామన్నారు. అంతకు ముందు జ్ఞానాపురం హోల్‌సేల్ వర్తకులను కలుసుకున్నారు. ఎమ్మెల్యేకు వారంతా ఘన స్వాగతం పలికారు. అండగా ఉంటామని భరోషా ఇచ్చారు. అనంతరం జేఎన్ఎన్యూఆర్ఎం కోలనీ వాసులను కలుసుకున్నారు. మీ సేవకుడుకు మరోమారు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అధ్యక్షుడు ఇరోతి చినకుమార్, జెర్రిపోతుల ప్రసాద్, మైలపల్లి శ్రీను, గుంపిన అప్పలరాజు, కోటంశెట్టి కోటేశ్వరరావు, హనీఫ్, చింతకాయల వాసు, జప్తుల్లా, వాసవీ పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ టెస్టులో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

యలమంచిలి రూరల్ః ఐఎన్‌టిఎస్‌ఒ ఒలింపియాడ్ సంస్థ ఇటీవల నిర్వహించిన లెవెల్1 టాలెంట్ టెస్టులో యలమంచిలి శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ హృషికేస్‌దాస్ తెలిపారు. ఇదే స్కూల్‌కు చెందిన సుమారు 70 మంది ఉత్తీర్ణులు కాగా వీరిలో 45 మంది లెవెల్2కు అర్హత సాధించారన్నారు. పది మంది విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పొందారని, ఓ విద్యార్థి ఎలక్ట్రానిక్ ఇప్యాడ్ గెలుపొందినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు శ్రీచైతన్య డీన్ దత్తు, ఏజిఎం సురేష్ తదితరులు అభినందిచారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్ల పంపిణీ



విశాఖపట్నంః సీతమ్మధారలోని ఎస్‌సి విద్యార్థుల సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులు ఇటీవల చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాంని కలిసి తమకు గల వస్త్రాల కొరతను గురించి వివరించారు. ఇందుకు స్పందించిన సీతారాం స్థానిక శివాజీపాలేనికి చెందిన నిర్మాణ రంగ కాంట్రాక్టర్ డి. సత్యంను కలిసి పరిస్థితి వివరించగా వారి ఆర్థిక సహాయంతో హాస్టల్ ప్రాంగణంలో విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రోత్సాహకుడు, కాంట్రాక్టర్ సత్యం, సిఆర్‌పిఎఫ్ చైల్డ్ న్యూరో సైక్రియార్టీ, విశాఖ జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. రమేష్ బాబు పాల్గొన్నారు. అనంతరం దాత సత్యం మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా --సహాయం చేసే చేతులే మిన్న నానుడిని అక్షరసత్యం చేయాలన్నారు. హాస్టల్ వార్డెన్ గంగునాయుడు మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సేవలు మరువలేనివన్నారు. సీఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ దాతల సహకారంతో ఇటువంటి సహాయ కార్యక్రమాలు తాము చేపడుతున్నట్లు చెప్పారు. అందుకు వారికి ఎంతగానో రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బి. శకుంతల, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. కుమార్, మహిళా కోకన్వీనర్ బి. సత్యవతి, ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, కార్యదర్శి కె. ఎల్లయ్య, జాయింట్ సెక్రటరీ పి. శేఖర్ పాల్గొన్నారు.

## భిమిలిలో 20వార్డులో ఇంటింటి ప్రచారం



భీమునిపట్నం : భీమిలి డివి జన్ 20వార్డు లో ఇంటింటి ప్రచారం ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి, ,కుమార్తె ముత్తంశెట్టి.ప్రియాంక, అల్లుడు శ్రవణ్ కుమార్ లు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి నవరత్నాలు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్నను, అవంతి శ్రీనివాసరావు లను గెలిపించ వలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో 20వార్డు అధ్యక్షులు కదిరి ఎల్లాజీ, కాసరపు.ఎల్లాజీ, వి.కృష్ణ, కె.అప్పన్న, ఎం.రాము, జగ్గారావు అప్పికొండ.అప్పలనాయుడు, అవంతి సైన్యం శిల్లా.వంశి, ఆర్.ప్రభాకర్ నాయుడు, బేత. సాయి, ప్రవీణ్ ,శిల్లా.ఉపేంద్ర, అనంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులకు సహాయంగా గూగుల్



డాబాగార్డెన్స్: ప్రస్తుతం జరుగుతున్నఎన్నికల సమరంలో విలేకరులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని వారికి సహాయకారిగా ఉండేందుకు గూగుల్ సంస్థ శిక్షణ అందించడం అభినందించదగ్గ విషయమని విజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. శనివారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో గూగుల్ సంస్థ, విజేఎఫ్ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతూ విధులు నిర్వహించే పాత్రికేయులకు తగిన సూచనలు చేసేందుకు దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన నగరాల్లో ఈ శిక్షణ అందిస్తున్నారన్నారు. విజేఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం నగరాన్ని ఈ శిక్షణ కు ఎంపిక చేసుకోడాన్ని అభినందించారు. విజేఎఫ్ కు దేశ వ్యాప్తంగా ఉన్న మంచి పేరు ప్రఖ్యాతులు కారణంగా ఈ నగరాన్ని ఎంపిక చేసినట్టు గూగుల్ ఢిల్లీ ప్రతినిధి గీతికా, హైద్రాబాద్ ప్రతినిధి భారత్ లు తెలియచేశారన్నారు. అనంతరం ఈ బృందాన్ని విజేఎఫ్ కార్యవర్గం అభినందించి సత్కరించింది. ఈ కార్యక్రమం లో విజేఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నికలు 2019 ప్రక్రియ లో భాగంగా పాత్రికేయులు తీసుకోవాల్సిన భాద్యతలు, యు ట్యూబ్ , ఆన్ లైన్ వీడియో, ఫోటోలు తదితర ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఏ విధంగా వినియోగించాలి, సరైన, వాస్తవ సమాచారాలను అందించ వలసిన విధానాలు వివరించారు. అనంతరం పాత్రికేయులు అడిగిన సందేహాలకు వివరణ ఇచ్చారు. ఈ శిక్షణా శిబిరాన్ని పవర్ పాయింట్ ద్వారా తెలియచేసారు.

# విజయభాను

## సంపాదకీయం

## పేలుళ్ల కేసు కొట్టివేత

పేలుళ్లు వాస్తవం. పదుల సంఖ్యలో ప్రాణాలుపోయింది వాస్తవం. కానీ దోషులే లేరు! ఇదీ సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసు తీర్పు సారాంశం! పన్నెండేండ్ల కిందట సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసులో ముద్దాయిలుగా ఉన్న ప్రధాన నిందితుడు అసిమానందతో పాటు మరో ముగ్గురు నిర్దోషులుగా విడుదలయ్యారు. ప్రాసిక్యూషన్ వారు సరియైన సాక్ష్యాధారాలు చూపెట్టలేకపోయినందున కేసును కొట్టి వేస్తూ, నిందితులందర్నీ విడుదల చేస్తున్నట్లు ప్రత్యేకకోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. ఎప్పటిలాగే సుదీర్ఘ విచారణ తర్వాత కూడా తమకు న్యాయం జరుగలేదని బాధితులు వాపోతున్నారు. ఎట్టకేలకు తమకు న్యాయం దక్కిందని నిందితులుగా పరిగణింపబడినవారు చెబుతున్నారు. 2007 ఫిబ్రవరిలో పంజాబ్‌లోని పానిపట్ దగ్గర ఢిల్లీ నుంచి పాకిస్థాన్‌లోని లాహోర్ వెళ్తున్న సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌లో భీకర పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 68 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఎక్కువ శాతం పాకిస్థానీయులు కాగా, కొంతమంది భారతీయులూ ఉన్నారు. ఎప్పటిలాగే ఈ పేలుళ్లకు కారకులుగా ముస్లిం ఉగ్రవాద గ్రూపులనే అనుమానించారు. కానీ కాలక్రమంలో ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ విచారణ లో పేలుళ్లకు హిందూ తీవ్రవాద గ్రూపు సభ్యులు కారకులుగా తేలింది. దీంతో ఆ దిశగా దర్యాప్తు కొనసాగి అసిమానందతో పాటు మరికొందరు అరెస్టు అయ్యారు. ఇంతకుముందు జరిగిన మాలేగాం, అజ్మీర్ దర్గా, హైదరాబాద్‌లోని మక్కామసీదు పేలుళ్లకు హిందూ అతివాదులే బాధ్యులని ఎన్ఐఏ ధృవీకరించింది. అందుకు బాధ్యుడు గా, ప్రధాన నిందితుడిగా నవకుమార్ సర్కార్ అలియాస్ అసిమానందతో పాటు మరికొంత మందిని అరెస్టు చేసింది. ఈ అన్ని కేసుల్లోనూ అసిమానంద నిర్దోషిగా విడుదల కావటం గమనార్హం. సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసులో అసిమానంద నిర్దోషిగా విడుదల కావటంపై బాధితుల్లోనే కాదు, ప్రజాస్వామికవాదుల్లో కూడా పెద వి విరుపు కనిపిస్తున్నది. దేశంలో గత దశాబ్దకాలంగా హిందు మెజారిటీవాదంతో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఈతీర్పు ఊహిం చిందే అన్నంతగా భావనలు వ్యక్తం కావటం లౌకిక ప్రజాస్వామిక వ్యవస్థకు మంచి పరిణా మం కాబోదు. ముంబాయి ముట్టడి, పార్లమెంటుపై దాడి, పఠాన్‌కోట్ ఏర్‌బేస్‌పై టెర్రరిస్టుల దాడి తర్వాత దేశంలో ఏమూల పేలుళ్ల శబ్దం వినిపించినా అందరిచూపులు ఒకవైపే మరల డం సహజమైపోయింది. ఎక్కడ పేలుళ్లు సంభవించినా ముస్లిం ఉగ్రవాద గ్రూపుల దుశ్చర్యగా భావిస్తూ ఎందరో ముస్లిం యువకులను అనుమానితులుగా అరెస్టు చేయటం పరిపాటైంది. ఆ క్రమంలోనే 2006లో 37 మంది మరణానికి కారణమైన మాలేగాం పేలుళ్ల కేసులో 9మంది ముస్లిం యువకులను మహారాష్ట్ర ఉగ్రవాద వ్యతిరేక బృందం అరెస్టు చేసింది. ఆ తర్వాత సీబీఐ కూడా దాన్నే నిర్ధారించింది. 2007 మేలో జరిగిన మక్కామసీదు పేలుళ్ల కేసులో తొమ్మిది మంది చనిపోయారు. ఇదే ఏడాది అక్టోబర్‌లో జరిగిన అజ్మీర్ దర్గా పేలుళ్లలో ముగ్గురు చనిపోయారు. ఈ కేసులన్నింటిలో ముస్లిం యువకులనే అనుమానితులుగా అరెస్టు చేశారు. ఈ పరిస్థితుల్లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టడంతో ఈ పేలుళ్లన్నింటికీ హిందు తీవ్రవాద గ్రూపు కారణమని తేలటంతో దేశమంతా నెవ్వెరపోయింది. మన న్యాయస్థానాల్లో ఏండ్ల తరబడి విచారణలు కొనసాగటం, తీర్పులు వెలువడటం రివాజే. ఈ సుదీర్ఘ విచారణ కారణంగా నిజమైన నేరస్తులు తప్పించుకుంటున్నట్లే, కేవలం అనుమానితులుగా ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న దుస్థితి ఉన్నది. ఎన్ఐఏ చేపట్టిన 187 కేసుల్లో న్యాయస్థానాల్లో 95శాతం కేసుల్లో నేరం రుజువై దోషులకు శిక్షలు ఖరారయ్యాయి. అయితే ఇప్పుడు ఎన్ఐఏ దర్యాప్తు సంస్థగా చేపట్టిన కేసులో ముద్దాయిలంతా నిర్దోషులుగా తేలటం జాతీయ దర్యా ప్తు సంస్థ పనితీరుపైనే నీలినీడలు కమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. సంఝౌతా కేసులో సాక్షులంతా ఎదురుతిరిగారు. ప్రధానసాక్షిగా ఉన్న సునీల్ జోషి అనుమానాస్పదస్థితిలో హత్యకు గురయ్యా డు. మరికొందరు పాకిస్థాన్ పౌరులుగా కోర్టుకు హాజరు కాలేకపోయారు. 2010లో ప్రత్యేకకోర్టు ఎదుట అసిమానంద సుదీర్ఘ ఒప్పుకోలు ప్రకటన చేశాడు. అక్షరధామ్ ఘటనకు ప్రతీకారంగా 2006-08 మధ్య దాడులకు వ్యూహరచన చేసినట్లు కోర్టులో ఒప్పుకోలు ప్రకటనలు ఇచ్చాడు. చివరికి అతడు కూడా నిర్బంధంలో చేసిన ఒప్పుకోలు ప్రకటన కాబట్టి అది చెల్లనేరదని ఎదురుతిరిగాడు. ఏదైతేనేమి సాక్ష్యాధారాలు లేక సంఝౌతా కేసులో నిందితులంతా నిర్దోషులుగా తేలా రు.

# గెలిపే లక్ష్యంగా ముందుకు నడవాలి

## విజయనగరం ఎంపీ పి.అశోక్ గజపతిరాజు పిలుపు



విజయనగరం : జిల్లాలో ఉన్న తెదేపా శ్రేణులంతా గెలుపే లక్ష్యంగా ముందుకు నడవాలని మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ పూసపాటి అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 5, 10 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి 150 దాటి సీట్లను గెలిపించేలా కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. ప్రతీ శుక్రవారం వైకాపా అధినేత జగన్ జైలుకు వెళ్లి సంతకం చేసి బయటకు వస్తున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ ప్రపంచస్థాయిలోనే అతిపెద్ద దొంగ అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఫ్యాన్ తిరిగే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్ల రూపాయలు ఇస్తున్నారని, దీంతో విచ్చలవిడిగా వెదజల్లుతున్నారని అన్నారు. సంక్షేమ ప్రభుత్వం కావాలో, దోపిడీ, దగాకోరు ప్రభుత్వం కావాలో ఓటర్లే తేల్చుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి గజపతిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబే రావాలన్నది రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందరికీ లబ్ధిచేకూరుస్తుండడంతో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో విజయనగరం నియోజకవర్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వం మరింతగా అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాధ్, కర్రోతు వెంకటనర్సింగరావు, 10వ వార్డు కౌన్సిలర్ ఉంగ్రాళ్ల వెంకటలక్ష్మి 5వ వార్డు కౌన్సిలర్ పనస భీమారావు, పార్టీ నాయకులు ఉంగ్రాళ్ల వెంకటప్పారావు, గంటా పోలినాయుడు, ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, ఎస్‌కెఎం భాషా, కోంగ్రు శ్రీను, మైలపల్లి పైడిరాజు, మద్దాల ముత్యాలరావు, తోలాపి మోహన్, జమ్ము రాజు, పొగిరి పైడిరాజు, ఉంగ్రాళ్ల రాజేష్, గొలగాని సురేంద్ర, కుటుంబరావు, గోగుల రమేష్, మహేష్, రాజునాయుడు, పెంటకోట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఆరిలోవలో జరిగిన పాదయాత్రలో భాగంగా పలు వార్డులను సందర్శించిన మన ఎంవివి సత్యనారాయణ పార్టీ తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి అక్కరమాని విజయ నిర్మలతో ఈ సందర్భంగా అడుగు కలిపారు . ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కార్యకర్త లు, నాయకులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ లో భారీగా చేరికలు

## గెలుపే ధ్యేయంగా పితాని బాలకృష్ణ





ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలం సి.హెచ్.గున్నేపల్లిలోని దేవరపల్లి గ్రామానికి చెందిన సుమారు 200 మంది టి.డి.పి. కార్యకర్తలు జనసేన నాయకులు గోలకోటి వెంకన్నబాబు ఆధ్వర్యంలో జనసేనపార్టీలో చేరారు జనసేనపార్టీ సిద్ధాంతాలు మ్యానిఫెస్టో నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

వారిలో మహిళలు బొబ్బిలిచింతమ్మ,యాల్ల లక్ష్మి, బొబ్బిలి ఆదిలక్ష్మి, గోలకోటి వాణి

మట్ట సురేష్,కంచి జగ్గారావు,దాసరి శ్రీను,కుడిపూడి వీరేశ్వరావు, శీలం అర్జునరావు,ప్రకాశ్ రావు,శీలం ప్రసాద్, బొక్క శ్రీను,బొక్క సత్య నారాయణ,గనిశెట్టి వీరబాబు, కరాటం చిట్టిబాబు, కరాటం అబ్బు,కరాటం ఉదయ బాస్కర్, కసిరెడ్డి చిట్టిబాబు, కసిరెడ్డి అబ్బు,యాల్ల శ్రీను, యాల్ల సత్తిబాబు,యాల్ల సత్యనారాయణ తదితరులు జనసేనపార్టీలో చేరారు..

ఈ కార్యక్రమంలో గోలకోటి సాయిబాబు

యాల్ల చంటి,గాలిదేవర బుల్లి,రోచర్ల దుర్గారావు, నల్ల సునీల్, ధర్నాల బాబీ,కసిరెడ్డి చిన్నబ్బాయి,గనిశెట్టి వీరబాబు,యాళ్ల శ్రీనివాసరావు, సుధ సత్యనారాయణ, మేకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గణబాబు విస్తృతంగా ప్రచారం



మూలగాడ: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం లోకి వస్తుందంటూ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు ఇందులో భాగంగా జీవీఎంసీ 46 వార్డు పరిధిలోగల శ్రీహరిపురం నుండి పిలక వాని పాలెం వరకు ఆ ప్రాంతాలలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రచారాన్ని ప్రారంభించారు ఈ ప్రచారంలో దారి పొడుగునా గణబాబుకు మహిళలు పూలమాలలు వేసి హారతులు పట్టారు అనంతరం గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేపడతామని విద్య వైద్య విషయంలో పూర్తి అభివృద్ధికి చేశామని రాష్ట్రం ఒకపక్క లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ ఆయన ముఖ్యమంత్రిగా శాసనసభ సభ్యులుగా మీ కుటుంబంలో ఒక సభ్యునిగా నన్ను కూడా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి ప్రభావతి అప్పన్న శిరం నరేంద్ర యూత్ ప్రెసిడెంట్ శివారెడ్డి వాతాడ రాంబాబు చిరంజీవి నాయుడు అధిక శాతంలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారాల్లో హోరెత్తిస్తున్న 49 వార్డు వైఎస్ఆర్సీపీ నాయకు



ములగాడ: జీవీఎంసీ 49వ వార్డు మల్కాపురంలో వైయస్సార్సీపి నాయకులు భూష అప్పల రెడ్డి ఆధ్వర్యంలో వార్డులో పార్టీ జెండాలను పట్టుకుని జై జగన్.. జై జగన్.. అంటూ నినాదాలు చేస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి సరి అయిన బుద్ధి చెబుతామని ప్రజలను మభ్యపెట్టి మాయ చేసి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను తెలుగుదేశం పార్టీ నాయకులు తుంగలో తొక్కారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ నీతిగా న్యాయంగా ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని ఆ సమస్యను పరిష్కరించే వరకు పోరాడే వ్యక్తి మళ్ళ విజయప్రసాద్ అని అలాంటి నాయకుడిని మనం ఎన్నుకోవాలని అన్నారు, ఇప్పు డు పరిపాలించే తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం సమస్య అంటే పెడచెవిన పెట్టారని ఆయన అన్నారు,

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పిలా అనంత్ చట్టి నూకరాజు ఎన్ వి రమణ మహేష్ బుష సుకన్య అప్పారావు పిట్టా ప్రసాద్ భారీ ఎత్తున మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జీవీఎంసీ 40వ వార్డు పరిది పార్వతి నగర్ వద్ద వైసీపీ పార్లమెంటరీ విబాగం అద్యక్షుడు బర్కత్ అలీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుల అత్మీయ సమవేశం కార్యక్రమానికి వైసీపీ విశాఖ పార్లమెంట్ పరిశీలకుడు సత్యనారాయణ రాజు, విశాఖ పార్లమెంటరీ ఎం.పి అభ్యర్థి ఎం.వి.వి.సత్యనారయణ, ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కే రాజు, దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి ద్రోణం రాజు శ్రీనివాసరావు. పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ,మళ్ల విజయప్రసాద్. హాజరయ్యారు . ఈసందర్భంగా వారు మాట్లడుతూ దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వై .ఎస్ .రాజశేఖర్ రెడ్డి ఆశయ సాదనుకు కృషి చేస్తున్న వై .ఎస్ . జగన్ ముఖ్యమంత్రి అయితే ముస్లిం మైనారిటీలకు అండగా వుంటారని సామూహికంగా అన్నారు.

# ఊపు అందుకున్న టీడీపీ ప్రచారం

## సోదరుడు ఎంపీ అభ్యర్థి ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే పంచకర్లను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ఎన్నికల ప్రచారం



యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటిలో టీడీపీ తరుపున ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది ఈ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం నాడు మున్సిపాల్ చైర్ప్ర్సన్ పిళ్లా రమాకుమారి మున్సి పలిటి పరిదితో మంత్రిపాలెం, గొల్లల పాలెంలో తన అనుచరులతో ప్రచారం కోనసాగించారు ఉదయంనే కావడంతో మహిళలు అంతా మంచి నీటి కులాయలు వద్ద గుముకుడి ఉండంతో అకడికి వెల్లి తమ ఓటును సైకులు గుర్తిపై వేసి ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబును అత్యధిక మెజరిటితో గెలిపించాలని అభ్యర్థించారు. రమాకుమారి వెంట టీడీపీ నాయకులు ఆడారి శ్రీధర్, ఆడారి పూరిజగన్నాదం, డవులూరి పంటయ్య, పిట్టా శ్రీను, కౌన్సిలర్ పల్ల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరపు సమక్షములో జనసేనలోకి చేరికలు



అచ్యుతాపురం : జనసేనపార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. శనివారం యలమంచిలి నియోజకవర్గ జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ సమక్షములో నాగవరం గ్రామానికి చెందిన 50 మంది యువకులు జనసేనపార్టీలో చేరారు. వారికి సుందరపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చొప్ప శ్రీను, చిన్నోడు , నాగేష్ , వెంకటేష్ తో పాటు జనసైనికులు ఉన్నారు .

# గుట్కా విక్రయదారునిపై కేసు



యానాం : స్థానిక సినిమా హాల్ సెంటర్‌లోని పవన్ రాజ్ కూల్ హౌంలో గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న షాపు యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గుట్కాల విక్రయంపై పోలీసులకందిన సమాచారం మేరకు ఎస్పీ రచనా సింగ్ ఆదేశాల మేరకు ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో కూల్ హౌం తనిఖీ చేయగా 480 గుట్కా ప్యాకెట్లు లభ్యమైనట్లు సిఐ భక్తసవత్సలం తెలిపారు. ఈ మేరకు షాపు యజమాని దంగేటి వీరబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ గుట్కా ప్యాకెట్లు విలువ సుమారు 5 వేలుగా ఉంటు ందని తెలిపారు. చాకచక్యంగా పట్టుకున్న క్రైం టీమ్‌ను ఎస్పీ అభినందించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004


## జనసేనను ఆదరించండి... గాజుగ్లాసుకు ఓటేయండి

చీడికాడ : జనసేనపార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్ గెలుపు రాష్ట్రానికి కొత్త మలుపు అని అనకాపల్లి జనసేనపార్టీ ఎంపీ అభ్యర్థి చింతల పార్థసారధి అన్నారు. శనివారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో మాడుగుల జనసేన పార్టీ అభ్యర్థి గవిరెడ్డి సన్యాసినాయుడుతో కలిసి ప్రచారం ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలు రెండూ అవినీతిలో కూరుకుపోయాయని, ప్రజలకు మంచి పాలన అందించాలంటే పవన్ కల్యాణ్‌ను గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ ఏడు నియోజకవర్గ అసెంబ్లీ స్థానాలను వ ఇ జయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జనసేన వీరనారాయణం, సత్యవరం, వమ్మలి గ్రామాలలో ఇంటింటికి తిరిగి జనసేనపార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పైడియ్యనాయుడు, రాము, రాంబాబు, నాగేశ్వరరావు, హరీష్, రౌతు ప్రసాద్, దొర నగేష్, శివాజీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310


## క్రిటికల్ పోలింగు కేంద్రాలపై ప్రత్యేకమైన దృష్టి : ఆర్డీఓ వసంతరాయుడు

పెద్దాపురం : సార్వత్రిక అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గంలో 95 పోలింగు కేంద్రాలను క్రిటికల్ పోలింగు కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని నియోజకవర్గ రిటర్నింగు అధికారి మరియు ఆర్డీఓ ఎన్.ఎస్.వి.బి. వసంతరాయుడు శనివారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. పోలీసు, రెవెన్యూ సమన్వయంతో గత ఎన్నికల్లో జరిగిన సంఘటనలు ఆధారంగా క్రిటికల్ పోలింగు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, నియోజకవర్గంలో 95 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని ఆర్డీఓ తెలిపారు. ఈ పోలింగు కేంద్రాలు కలిగి ఉన్న ఆయా గ్రామాల్లోను, పట్టణంలోను పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. నియోజకవర్గంలోని పెద్దాపురం మండలంలో 14 గ్రామాల్లో 43 పోలింగు కేంద్రాలు, పెద్దాపురం అర్బన్ లో 8 పోలింగు కేంద్రాలు. సామర్లకోట మండలంలో 9 గ్రామాల్లో 35 పోలింగు కేంద్రాలు, సామర్లకోట అర్బన్ లో 9 పోలింగు కేంద్రాలు క్రిటికల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. పోలింగు కేంద్రాల్లో పోలీసు బలగాలతో పాటు వీడియో చిత్రీకరణ, వెబ్ కాస్టింగు, పోలీసు ఉన్నత అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో మొత్తం 2,01,863 మంది ఓటర్లు ఉన్నారని ఆర్డీ ఓ తెలిపారు.వీరిలో పురుష ఓటర్లు 1, 00,111 మంది, మహిళా ఓటర్లు 1,01,736 మంది, 16మంది ఇతరులు ఓటుహక్కు కలిగి ఉన్నారని ఆర్డీ ఓ తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన జరుగు పోలింగుకు నియమించిన నియోజకవర్గంలోని ఇతర పోలింగు అధికారులతో ఆదివారం (నేడు) పెద్దాపురం మహారాణి కళాశాలలో ఉదయం 9 గంటలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్లు స్వీకరణ చివరి రోజైన సోమవారం 25వ తేదీ ఉదయం 11 గంటలు నుండి మధ్యాహ్నం 3 గంటలు వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. నామినేషన్లు పరిశీలన ఈ నెల 26న, 28వ తేదీన నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని ఆర్డీఓ తెలిపారు.

## ఏపిఆర్ సైనికుల్లారా
## టీడీపీపార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి -రమాకుమారి



సబ్బవరం : మండలంలోని బంగారమ్మపాలెంలో శనివారం విశాఖడెయిరీ పాల సొసైటీ అధ్యక్షుల, పిఎస్‌ల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఆడారి తులసీరావు కుమార్తె రమాకుమారి, బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ ఏపిఆర్ సైనికుల్లారా టిడిపి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి అని పిలుపు నిచ్చారు. విశాఖ డెయిరీ పాలకేంద్రాల్లో పనిచేస్తున్న పిఎస్ లందరూ డెయిరీ పాలు పోస్తూ ఖాతాదారులందరూ కలిసి ఉదయం, సాయంత్రం పార్లమెంట్ అభ్యర్థి ఎ.ఆనంద్‌ను పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిఎస్‌లను కోరారు.పార్టీ అభ్యర్థుల గుర్తుల గురించి ఎప్పటికప్పుడు వివరించాలని కోరారు. ప్రతి నాయకుడు కలిసి కట్టుగా ఉంటే అప్పుడే పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆమె అన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రేపు 25వ తేదీన పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి నామినేషన్ వేస్తున్నానని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులంతా వేలాదిగా తరలి రావాలన్నారు. తెలుగుదేశం అభిమాన రక్తం నిండిన వారంతా మనసా,వాఛా 24 గంటలు శ్రమించి పార్టీ చేసిన అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించి టిడిపి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఆడారి తులసీరావు విజయ విశాఖ డెయిరీని పేద ప్రజలకు అంకితం చేసారన్నారు. తులసీరావు ఎన్నడూ రాజకీయాలకు లాగ వద్దని అన్నారన్నారు.ఈ కార్యక్రమంలో గండి ముత్యాల నాయుడు, గండి దేముడు మిడతాడ మహలక్ష్మి నాయుడు, గవర అప్పారావు, శరగడం శంకర్రావు, దొడ్డి ప్రకాష్, కొటాన అప్పారావు, బొండా సత్యారావు, మాసవరపు అప్పల నాయుడు, వి. రమేష్, కె శ్రీను,పల్లా తాతారావు, రేషిపూడి రమణ తదితరులు పాల్గొన్నారు.




**పాస్‌పోర్టు పడిపోయింది**

తాళ్లరేవు మండలం, నీలపల్లి పంచాయితీ, రామచంద్రరావు కాలనీకి చెందిన దంగేటి ప్రసాద్, S/o.నాగేశ్వరరావుకు చెందిన పాస్‌పోర్ట్ నెం. జె9917685 పడిపోయినది. ఈ నెల 15వ తేదీన ఇంటివద్ద నుండి తాళ్లరేవు వెళ్తుండగా ప్రధాన రోడ్డు మార్గంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

దంగేటి ప్రసాద్
S/o. నాగేశ్వరరావు
డోర్ నెం. 1-062
రామచంద్రరావు కాలనీ
నీలపల్లి.
తాళ్లరేవు మండలం
సెల్ నెం: 9705871547


## కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు వైకాపాలో చేరిక



భీమునిపట్నం : స్థానిక అవంతీ క్యాంపు కార్యాలయం లో వై.సి.పి. కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజక వర్గ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి) సమక్షం లో భీమిలి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సెలర్ అక్రమాని రామునాయుడు అధ్వర్యంలో లో 18వ వార్డు మాజీ కౌన్సిలర్ పాసి స్వర్ణలత, 1వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎల్లపు. సత్యారావు, 19వ వార్డు మాజీ కౌన్సెలర్ మైలపల్లి. షణ్ముఖ రావు, 15వ వార్డు మాజీ కౌన్సెలర్ నిమ్మకాయల అమ్మాజీ మరియు సుమారు 1000 మంది అనుచరులు తో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి అవంతీ శ్రీనివాసరావు వైకాపా కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా అక్రమాని రామునాయుడు మాట్లాడుతూ అవంతి శ్రీనివాస్ గతం లో ఎం ఎల్. ఏ గా వున్నప్పుడు ఆయన తోపని చెయ్యటం జరిగిందని అందుకే మళ్లీ ఆయన తో కలిసి పని చెయ్యటానికి మేము ముందుకి వచ్చామన్నారు. అవంతీ ఆద్వర్యంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కి సైనికుల కష్టపడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమిలి మున్సిపాలిటీ నాయకులు మరియు భీమిలి మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యర్రాపాత్రుడు పార్టీని వీడినా నష్టం లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యన్నారాయణ

మాకవరపాలెం : తెలుగుదేశం పార్టీలో చేరిన రుత్తల యర్రాపాత్రుడు రాజకీయ స్థిరత్వం లేని వ్యక్తిని, అలాంటి వ్యక్తి పార్టీ మారినా తమకు ఎలాంటి నష్టం లేదని మాకవరపాలెం వైకాపా మండల కన్వీనర్ రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈ మేరకు మాకవరపాలెంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల కండువా కప్పుకున్న యర్రాపాత్రుడు మిగిలిన ఉన్న తెలుగుదేశం పార్టీలో చేరడం పెద్ద విశేషం ఏమీ లేదన్నారు. పూటకో పార్టీ మార్చడం వలన యర్రాపాత్రుడు ఇంటి ముందు ఉన్న జెండా దిమ్మ కూడా సిగ్గుపడతుందని యర్రాపాత్రుడునుద్దేశించి గతంలో అయ్యన్నపాత్రుడును ఉద్దేశించి వాక్యానించారని సత్యన్నారాయణ అన్నారు. యర్రాపాత్రుడు చేపట్టిన పలు ఉద్యమాల్లో తన వెనకున్న కార్యకర్తలను అన్యాయంగా ఇరికించిన అయ్యన్నపాత్రుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం సిగ్గుచేటన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను అన్యాయం చేసి, ఇతర పార్టీల్లోకి మారడం వలన కార్యకర్తల్లో చెడ్డపేరు తప్ప యర్రాపాత్రుడు సాధించేది ఏమీ లేదన్నారు. అన్‌రాక్ సమస్యలను పట్టించుకోవడం లేదంటూ అయ్యన్న పాత్రుడుకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన యర్రా పాత్రుడు ఇప్పుడు అదే వ్యక్తిని గెలిపిస్తానని చెప్పడం వలన బాధిత ప్రజలను ఎలాంటి సందేశం ఇస్తున్నట్లో యర్రాపాత్రుడు వివరించాలని డిమాండ్ చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవలే చేరి, మళ్లీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో చేరడం వెనుక ఉన్న ఆంతర్యమేంటో మండలంలోని ప్రజలతో పాటు తన వెనుకున్న కార్యకర్తలకు వివరించాలని సీనియర్ నాయకులు చిటికెల రమణ, బొడ్డు గోవింద డిమాండ్ చేశారు.

యర్రాపాత్రుడు పార్టీని వీడినంత మాత్రాన తమకు గానీ, పార్టీకి గానీ ఎలాంటి నష్టం లేదన్నారు. యర్రాపాత్రుడుకు వేరే పార్టీలో చేరినప్పటికీ నర్సీపట్నంలో పెట్ల ఉమాశంకర్ గణేష్ భారీ మెజార్టీతో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారుజ ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వర్రి పాత్రుడు, గొంతిన హరిబాబు, రుత్తల రాజుబాబు, రుత్తల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 25న స్వతంత్ర అభ్యర్థిగా సీతారాం నామినేషన్



అనకాపల్లి : అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈ నెల 25 వ తేదీన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కొణతాల సీతారాం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీలో సిద్ధాంతాలు కరువయ్యాయన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినా, ఏ రోజు కేవలం పదవి కోసం పని చేయలేదన్నారు. అనకాపల్లిలో బలమైన సామాజిక వర్గాలుగా ఉన్న గవర, కాపు సామాజిక వర్గాల్లో ఏదో ఒక దానికి టికెట్ కేటాయించకపోవడం శోచనీయమన్నారు. పైగా పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా స్థానికేతరుడు, కబ్జాకోరు అయిన పరుచూరి భాస్కరరావుకు టికెట్ కేటాయించడం తనతో పాటు ఎంతో మంది కార్యకర్తలకు ఆవేదన కలిగించిందన్నారు. టికెట్ మార్పు కోరినా పార్టీ సానుకూలంగా స్పందించకపోవడంతో జై అనకాపల్లి సేన అనే నినాదంతో ప్రజా సైనికులతో కలిసి ముందుకు సాగేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలు టికెట్లను స్థానికేతరులకు కేటాయించిన నేపథ్యంలో స్థానికత ప్రాధాన్యతను చాటిచెబుతూ నామినేషన్ కార్యక్రమం జరిగు తుందన్నారు. స్థానికుడే నాయకుడు కావాలి, నాయకుడు స్థాని కుడు అయితీరాలి అనే డిమాండ్ తో ఎన్నికలకు వెళ్తామన్నారు. అనంతరం జై అనకాపల్లి సేన బ్రోచర్ ను సీతారాం ఆవిష్కరించారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధి లోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఉమర్, దాడి బుజ్జి,ఉత్తాడ రామరాజు, కాంద్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్, రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు, కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్, కాకినాడ రాజేష్, ఎస్.జి.ఎఫ్.గోపీ,గంటమదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశలు చూపించి ఓట్లు అడగడానికి జనసేన రాలేదు



భీమునిపట్నం : ఆశలు చూపించి ఓట్లు అడగడానికి జనసేన రాలేదని తమ ఆశయాలను ప్రజల ముందుంచి ఓట్లు అడుగు తామని జనసేన విశాఖపట్నం లోక్‌సభ అభ్యర్థి వి.వి.లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం భీమిలిలోని ఒక ప్రైవేట్ విద్యాసంస్థ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం లోక్ సభ నియోజకవర్గం లోని అతి ముఖ్యమైన అసెంబ్లీ నియోజక వర్గం భీమిలి విసాలమైన ప్రదేశంలో అన్నటిన్కన్న ఎక్కవ పోలింగ్ బూతులు వున్న భీమిలి, విస్తృతమైన ప్రాతంలో వున్న భీమిలి లో ఒక యువకుడు ఎం.ఎల్.ఏ అభ్యర్ది గా పోటి చేస్తే ఖచ్చితంగా ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతాదని ఉద్దేస్యంతో జనసేన విశాఖ ఎం.పి అభ్యర్ధి గా నన్ను ఎం.ఎల్.ఏ గా పంచకర్ల నాగ సందీప్ ని నిల బేట్టారని తెలిపారు, అవినీతి ని అంత మొందిచాలని ఉద్దేశ్యం తో పార్టీ ని పెట్టారని తెలిపారు. భీమిలి ప్రత్యేకమైన ప్రదేశం అని అన్నిటి కన్నా ఎక్కువ ఇక్కడ ఇద్దరు రాజకీయ ఉద్దండులు తమతో పోటీలో ఉన్నారని అన్నారు. జనసేన మ్యానిఫెస్టోలో రైతులు, మహిళలు,విద్యార్థులు, యువతరానికి ఇలా అన్ని వర్గాల వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. పవన్ కల్యాణ్ సారధ్యంలో ప్రతి కార్యకర్త సుశిక్షుతుడైన సైనికుడులా పోరాడి జనసేనని గెలిపించాలని, భీమిలి అడ్డా జనసేన అడ్డా అని అన్నారు,డబ్బు మద్యం పంచి గెలిచే సంస్కృతి జనసేన కి లేదని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఎం.ఎల్. ఏ అభ్యర్థి పంచకర్ల సందీప్, భీమిలి జనసేన నాయకులు అలివర్ రాయ్, ఎర్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తగంపువలసలో వైసీపీ ఇంటింటి ప్రచారం

భీమునిపట్నం : భీమిలి అసెంబ్లీ నియోజిక వర్గ వై ఎస్ ఆర్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి) తరపున అయన కుమార్తె డా. ప్రియాంక మరియు అక్రమాని మంగరాజు భీమిలి డివిజన్ 26 వార్డ్ లో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో ఇంటి ఇంటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కోసం వివరించి చెప్పారు. అలాగే అవంతి శ్రీనివాస రావు భీమిలి లో గతం లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్యాన్ గుర్తుకి ఓటు వేసి జగనన్నను ,అవంతి శ్రీనివాసరావుని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, రాష్ట్ర బి.సి.సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు,జీరు భారతి రెడ్డి, తమ్మిన.కుర్మారావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.1215/2017 in O.S.1564/2014**

**Between:**
**Union Bank of India, Dwaraka Nagar Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Petitioner/Plaintiff**
**And**
**Sri. Vasireddy Bhaswanth and & 2 others ...Respondents/Defendants**

**To,**
**RESPONDENT No.3 :**
**Sri. K. Ravi Kumar, father name not known**
**Dy.Office, Superintendent, Central Excise,**
**Port Area, Visakhapatnam-35.**

Whereas the above named Petitioner/Plaintiff has instituted the above I.A.Under Section 5 of limitation Act to condone delay of 328 days caused in filing an application under order-9 Rule-9 of CPC and the matter stands posted to **01-04-2019** for your appearance. Therefore you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-04-2019 at 10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**K. SANKAR,**
**Advocate**
**#49-38-13, N.G.G.O's Colony,**
**Akkayyapalem,**
**Visakhapatnam.**
**Cell: 98489 55228.**

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.1216/2017 in O.S.1564/2014**

**Between:**
**Union Bank of India, Dwaraka Nagar Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Petitioner/Plaintiff**
**And**
**Sri. Vasireddy Bhaswanth and & 2 others ...Respondents/Defendants**

**To,**
**RESPONDENT No.3 :**
**Sri. K. Ravi Kumar, father name not known**
**Dy.Office, Superintendent, Central Excise,**
**Port Area, Visakhapatnam-35.**

Whereas the above named Petitioner/Plaintiff has instituted the above I.A. to set aside the dismissal / default order dated 13-07-2016 in the above suit and the matter stands posted to **01-04-2019** for your appearance. Therefore you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-04-2019 at 10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**K.SANKAR,**
**Advocate**
**#49-38-13, N.G.G.O's Colony,**
**Akkayyapalem, Visakhapatnam**
**Cell: 98489 55228.**

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.714 / 2018**

Between :
Canara Bank, Visalakshi Nagar Branch, Visakhapatnam,
Rep. by its Authorized Signatory Sri V. Narayana Rao ...Plaintiff
And
Sri. Tejaswi Bangalore Iyyangar Bakery, Proprietor :Sri Kanugotu Thirhappa Arun Kumar and another ...Defendants

**SUMMONS**

To,
**DEFENDANT No.1:**
Sri. Tejaswi Bangalore Iyyangar Bakery,
Proprietor : Sri Kanugotu Thirhappa Arun Kumar , S/o. Thirhappa,
aged about 35 years, R/at. D.No.39-14-9/2, Birla Junction, Murali Nagar,
Beside Union Bank of India, Visakhapatnam-530007
**DEFENDANT No.2:**
Sri Kanugotu Thirhappa Arun Kumar, S/o. Thirhappa,
aged about 35 years, R/at. D.No.39-14-9/2, Birla Junction,
Murali Nagar, Beside Union Bank of India, Visakhapatnam-530007

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **09-04-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-04-2019 at 10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**P. NAGINI, Advocate**
Visakhapatnam, Cell :9848521975

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT & SESSIONS JUDGE AT VISAKHAPATNAM**
**Crl. Appeal No.177/2014**

Between:
Gujju Neelakanteswara Reddy …. Appellant
And
1. Sri.Goddi Narendhra Kumar
2. The State Rep. by Addl Public Prosecutor, Visakhapatnam. ...Respondents

**NOTICE**

To,
**Respondents No.1**
Sri.Goddi Narendhra Kumar,
S/o.G. Rama Rao, Hindu, aged 32 years,
R/at. Flat No.20, Nagamalli Apartments,
Dandu Bazar, Visakhapatnam.

Please take notice that the above named Appellant has instituted the above Appeal against you and the matter stands posted to **25-03-2019** for your appearance. You are hereby required to apper before the Hon'ble Court either in person or through duly instructed Advocate **25-03-2019 at 10:30 AM** in the above Hon'ble Court to answer all material questions, failing which the matter will heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**SURAMPUDI SRINIVASA RAO, Advocate**
Visakhapatnam, Cell: 9396444445 / 9849362601

# వ్యయపరిశీలకుల నియామకం

యనాం : పుదుచ్చేరికి ఏప్రిల్ 18న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులు జరిపే వ్యయాన్ని పరిశీలించేందుకు ఇద్దరు ఐఆర్ఎస్ అధికారులను వ్యయపరిశీలకులుగా కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించింది. మొత్తం 30 నియోజకవర్గాలలో ఉన్న పుదుచ్చేరి పార్లమెంటు స్థానంలో మొదటి 15 నియోజకవర్గాలకు అజిత్ డాన్, 2వ 15 నియోజకవర్గాలకు (యానాం కలిపి) అశ్విన్ చక్రవర్తి వ్యయపరిశీలకులుగా వ్యవహరిస్తారు. పుదుచ్చేరి పార్లమెంటరీ స్థానానికి ఒక్కొక్క అభ్యర్థి గరిష్ఠంగా 54 లక్షలు వ్యయం చేసుకోవచ్చు. ఇందుకోసం అభ్యర్థులు ప్రత్యేక ఖాతాను తెరిచి రోజువారీగా తమ ఖర్చుల వివరాలను తెలియజేయాలి. ప్రజలు తమ ఫిర్యాదులను 8300203158, 0413227231 నెంబర్లకు తెలియజేయాలని రిటర్నింగ్ అధికారి పి. అరుణ్ తెలిపారు.

# పురవీధుల్లో పోలీసు కవాతు

యనాం : పుదుచ్చేరి పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో యానాంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ రచనాసింగ్ ఆధ్వర్యంలో పోలీసులు యానాం పురవీధులలో కవాతును నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుండి మొదలైన ఈ కవాతు పిల్లారాయి వీధి, గొలగాబత్తుల వీధి, పాతబస్టాండ్, కొత్త బస్టాండ్‌ల మీదుగా పురవీధులలో కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడమే ఈ కవాతు ప్రధాన ఉద్దేశమని సిఐ ఆర్. భక్తవాత్సల్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సురేష్, బడుగు కనకారావు, బడుగు అల్ఫన్స్ రాజు, నూకరాజు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత లక్ష్మికి అఖండ విజయం ఇవ్వాలి : రాజబాబు
## భారీ ర్యాలీ... విశేష ఆదరణ



కాకినాడ రూరల్ : నిరంతరం ప్రజాసేవ చేస్తూ ..నిత్యం నియోజక అభివృద్ధికి అహర్నిషలు పనిచేసిన కాకినాడ రూరల్ తెలుగుదేశం సిట్టింగ్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మికి అఖండ విజయం ఇవ్వాలని మాజీ మండల ఉపాధ్యక్షుడు ముమ్మిడి రాజబాబు కోరారు.శుక్రవారం ఎమ్మెల్యే అనంత లక్ష్మి గంగనాపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ అభివృద్ధే శ్వాసగా, సంక్షేమమే ధ్యాసగా ఐదేళ్లు రేయింబవళ్లు కష్టించి ఎమ్మెల్యే దంపతులు పనిచేసారని వారి కష్టాన్ని గుర్తించి సైకిల్‌గుర్తుపై ఓటు వేసి అనంత లక్ష్మిని ఎమ్మెల్యేగా, సునీల్‌ను ఎంపిగా గెలిపించాలని కోరారు.ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హారతులిచ్చి నీరజనాలు పలికారు.ఈ ప్రచారంలో సేవామిత్రలు, బూత్ కన్వీనర్లు, బూత్ కో-ఆర్డినేటర్లు,అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న రూరల్ జనసేన ప్రచారం



కాకినాడ రూరల్, కుల మతాలకతీతంగా... పేద ధనిక తేడా లేకుండా జనసేన తోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం నానాజీ స్పష్టం చేశారు. శనివారం కాకినాడ రూరల్ నేమాము, గుత్తి వారి పాలెం, పరకాల వ, పోలవరం, సూర్యరావుపేట గ్రామాల్లో ఇంటింటికి ప్రసారాన్ని సాగించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఒక్కరినీ కలిసి జనసేన మేనిఫెస్టోను వివరించారు. ప్రజాహిత పాలన కావాలంటే జనసేన పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి జ్యోతుల వెంకటేశ్వరరావు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి మంత్రం జపిస్తున్న తెలుగుదేశం పచ్చ చొక్కా లకే న్యాయం చేసింది అన్నారు. అర్హులైన చాలా మంది నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందలేదన్నారు. అదేవిధంగా స్మార్ట్ సిటీ పేరుతో కోట్లాది రూపాయల అవినీతికి దేశం నేతలు పాల్పడుతున్నారన్నారు. రెండు పార్టీలు కుమ్మక్కై అందినకాడికి దోచుకుంటున్నారు.

ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతో ఏర్పాటైన జనసేనకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి రమణ, తల టు శ్రీను, పుల్ల శ్రీరాములు, సలాది శ్రీను, పంతం నెహ్రూ, పంతం ఇందిర, పెద్ద సుబ్బారాయుడు, వెన్న పు రాము, రుద్ర నాగ రామన్న ధర, ఏనుగు అచ్చయ్య దొర, పోసిన లక్ష బాబు, దాసరి శివ గంగాధర్, ఈశ్వర్, సిద్ధూ, నాగు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# బాలెట్ బాక్సుల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీల భవిత



కాకినాడః పట్టభద్రుల నియోజక వర్గానికి 65.40 శాతం పోలింగ్ శుక్రవారంనాడు తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ పోలింగ్లో 65.40 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 2,93,794 ఓటర్లు ఉండగా, వారిలో 1,92,137మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1,12,454 ఓటర్లు తూర్పుగోదావరి జిల్లాలో, 19,683 ఓటర్లు పశ్చిమ గోదావరి జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

***గట్టి, భద్రత మధ్య***
***స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులుః***

ఉభయగోదావరి జిల్లాలోని 332 పోలింగ్ స్టేషన్లకు చెందిన బ్యాలెట్ బాక్సులను కాకినాడ లోని రంగరాయ వైద్యకళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లో గట్టి భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులను భద్రపరిచారు. శుక్రవారంనాడు పోలింగ్ ముగిసిన తరువాత జిల్లాలోని పోలింగ్ కేంద్రాల నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో బ్యాలెట్ బాక్సులను తరలించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి బ్యాలెట్ బాక్సులను శుక్రవారం రాత్రి కొవ్వూరు కేంద్రానికి తరలించి అక్కడ నుండి ప్రత్యేక కంటైనర్లో కాకినాడ స్ట్రాంగ్ రూమ్కు తరలించారు.

ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన అనంతరం స్ట్రాంగ్ రూమ్ కు జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా తాళం వేసి సీల్ చేసారు. రంగరాయ వైద్యకళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ కు గట్టి భద్రతను ఏర్పాటు చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 26వ తేదీన చేపట్టడానికి రంగరాయ వైద్యకళాశాలలో అవసరమైన ఏర్పాట్లు చేసారు.



# వాహనాల విస్తృత తనిఖీలు



కంచరపాలెం : ఆర్ .అండ్ .బి కూడలి వద్ద కంచరపాలెం సి.ఐ కే .కృష్ణ నేతృత్వంలో శనివారం సాయంత్రం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈమేరకు ఎన్నికల సమయంలో ఎక్కడ ఎటువంటి ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహిస్తునామని సి .ఐ కృష్ణ ఈసందర్బంగా తెలియజేశారు. తనిఖీల్లో సిబ్బంది పాల్గున్నారు.

# తెలుగుదేశం ఇంటింటి ప్రచారం



అన్నవరం....తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక కొత్తపేట లో తెలుగుదేశం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ టౌన్ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు అధ్యక్షతన ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సరమర్ల. మధుబాబు, రాయి శ్రీనివాస్, కక్కల. లోవరాజు, బాదిరెడ్డి.ప్రసాద్,నేరిబాబు,శ్రీమతి పాప తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు అధ్వర్యంలో పొదుపు ఖాతా మహోత్సవం



విశాఖపట్నం: డాబాగార్డెన్స్ శాఖ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది పొదుపు ఖాతా మహోత్సవం నిర్వహించారు.

దీన్ని కెనరా బ్యాంక్ విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ డి.వి. ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఖాతాదారుల శ్రేయస్సే కెనరా బ్యాంక్ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. దీనిలో భాగంగా సమాజంలోని అన్ని వర్గాల మరియు స్థాయిల వారికి బ్యాంకింగ్ సేవలు అందాలని, పొదుపు మార్గాల ద్వారా వారి భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలని దేశ వ్యాప్తంగా ఈ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమాజంలో గల అన్ని వర్గాలకు సరిపడేలా తమ బ్యాంక్ కెనరా సేవింగ్స్, కరెంట్, కెనరా ఛాంప్, గెలాక్సీ, పేరోల్, పవర్ ప్లస్, జూనియర్ సేవింగ్స్, కెనరా సరల్ వంటి పలు రకాల ఖాతాలను అందుబాటులోకి తేవడం జరిగిందని, అదేవిధంగా కెనరా గృహ, వాహన, విద్యా, వ్యక్తిగత ఋణముల ద్వారా మరియు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఋణముల ద్వారా వ్యక్తిగత మరియు సమాజ అభివృద్ధికి కెనరా బ్యాంక్ తోడ్పడుతున్నట్లు తెలిపారు. ఖాతాదారుల సేవల ను మరింత విస్తృతపరిచే దిశగా ఏటిఎం, సిడిఎం, కెనరా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్, కెనరా స్వైప్, ఎంపవర్, ఈజీ క్యాష్ వంటి పలు సాంకేతిక మాధ్యమాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రమంతటా పలు మహోత్సవాలు నిర్వహించి, ఎన్నో అకౌంట్స్ ఓపెనింగ్ ద్వారా ప్రజలను బ్యాంకింగ్ రంగ దిశగా బాటలు వేయించడం జరిగిందని, ప్రస్తుతం ఈ ఆర్థిక సంవత్సరపు తుది మజిలీ కార్యక్రమంగా శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖ జిల్లాల్లోని కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నట్టు తెలిపారు. ఇంకా ఆయన ప్రస్తావనలో భాగంగా ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రామల అమలులో కెనరా బ్యాంక్ ఎల్లప్పుడూ ముందజలో ఉంటుందని తెలిపారు. జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కార్యక్రమం వంటి పలు ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేర్చడంలో కెనరా బ్యాంక్ కంకణం కట్టుకొని అమలుచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పి. చంద్రశేఖర్ ,ప్రశాంత్ కుమార్ సస్మాల్ , డాబాగార్డెన్స్ శాఖ చీఫ్ మేనేజర్ డి. శ్రీనివాసులు , స్థానిక బ్రాంచ్ మేనేజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ చిరకాల శ్రేయోభిలాషులైన కొందరు ఖాతాదారులను జనరల్ మేనేజర్ డి.వి. ప్రసాద్ రావు సన్మానించారు.

# సి.పి.ఎం కే ఓటెయ్యండి

## అరకులో మెరిసిన ఎర్రజెండా.. జిగేల్ రాజ.. జిగేల్ రాణిలను ఓటేయ్యొద్దు.. కామ్రేడ్ బృందకారత్



అరకులోయలో శనివారం నాడు జరిగిన సి.పి.ఎం బహిరంగ సభలో సి.పీ.ఎం జాతీయ నాయకురాలు బృందకారత్ మాట్లాడుతూ నరేంద్రమోడి మోడి ప్రభుత్వం ఉన్నంత వరకు కులోడికి పొట్ట నిండదు కులోడి పొట్ట కొట్టటమే మోడి లక్ష్యం,రాష్ట్రంలో చంద్రబాబు పాలన చాల ఘోరంగా ఉందని అన్నారు.

అయితే మోడి ప్రభుత్వం రాజ్యాంగాన్నీ మార్చేస్తున్నారని అన్నారు.అందుకే ప్రతి ఒక్కడు సి.పీ.ఎం ని గెలిపించండి ప్రతి పేదోడి కోసం పోరాడేందుకు సి.పీ.ఎం యే ముందుకు వస్తుంది అన్నారు.డబ్బులు మార్పిడి ఎవ్వరి కోసం కులోడి కోసమా కాదు ధనికుల కోసం అని అన్నారు.మోడి ప్రభుత్వం కేంద్రంలో ఇన్ని దారుణాలకు పాల్పడుతుంటే తెలుగుదేశం ప్రభుత్వం వై.ఎస్.ఆర్ ప్రభుత్వం ఇక్కడ నిద్దుర పోతుంది అన్నారు.మోడి ప్రభుత్వం ఇక్కడున్న గిరిజన ప్రాంతంలు అభివృధి చెయ్యకుండా నిధులు ఇవ్వకుండా స్వచ్ఛ భరత్ అని నినాదాలు పలికితే సరిపోద్ద,అలాగే మోడి ప్రభుత్వం అన్నీ మతాలకు గౌరవించడం లేదు తుంగలో తొక్కేస్తున్నరు అన్నారు.

ఈ దోపిడీ ప్రభుత్వాల్ని నమ్మొద్దు అన్నారు.అలాగే ఈ సభలో వి.శ్రీనివాస్ కేంద్ర కమిటీ మాట్లాడుతూ సి.పీ.ఎం జనసేన సి.పీ.ఐ, బి.ఎస్పీకి పోరాడే శక్తి టన్నుల కొద్ది ఉంది కాబట్టి అందరూ ఓటేసి అరకు శాసన సభ అభ్యర్థి సురేంద్ర పార్లమెంట్ సభ్యులు గంగులయ్య కి ఓటెయ్యాలని అన్నారు.అలాగే డ్వాక్రా మహిళలకు అప్పట్లో 2008లో ఋణ మాఫీ అన్నారు కాని డ్వాక్రా మహిళాలకు పూర్తిగా ఋణ మాఫీ చెయ్యకుండా వడ్డీలతోనే సరిపోతుంది అన్నారు.అలాగే సి.ఎచ్.నర్సింగరావు మాట్లాడుతూ గిరిజన ఆదివాసిల హక్కుల కోసం జీవితాంతం పనీ చెయ్యాలి శ్రావణ్ పంజరంలో ఉంటారు.సురేంద్ర జీవితాన్ని విడిచి పెట్టి 15 ఏళ్ళు ప్రజాజీవితంలో ఉన్నారన్నారు.అలాగే కిడారి.సర్వేశ్వరావుకి ఏజెన్సీలో 16 మైనింగ్ క్వారీలున్నాయన్నారు.ఈ మైనింగ్ తవ్వడం కోసమే రాజకీయంలోకి వచారన్నారు.కాబట్టి గిరిజనుల భూ రక్షణ గిరిజన చట్టాలు పటిష్ఠంగా అమలు అవ్వాలంటే అరకు శాసన అభ్యర్థి కిల్లో.సురేంద్ర పార్లమెంట్ అభ్యర్థి ఓంపురి.గంగులయ్య ని ప్రతి ఒక్కరు ఓటేసి గెలిపించాలని అన్నారు.అలాగే లోకనాదం మాట్లాడుతూ ఇప్పుడు జిగేల్ రాణి జిగేల్ రాజులను గెలిపిస్తే టి.డి.పి వై.సి.పి ఉండరు వేరే పార్టీలో కొన్ని వేల కోట్ల రూపాయలకు అమ్ముడు పోయి జంపు జలాని అవుతారని అన్నారు.అలాగే ఈ సభలో పి.బాలరాజు మాజీమంత్రి జనసేన రాష్ట నాయకులు,బి.వెంకటరమణ సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.అప్పారావు బి.ఎస్.పి జిల్లా నాయకులు వి.శ్రీనివాస్ కేంద్ర కమిటీ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు జిల్లా నాయకులు పొద్దు.బాలదేవ్ అరకు మండల నాయకులు కె.రామరావు మండల నాయకులు అనంతగిరి నాయకులు గంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



# సత్యదేవున్ని దర్శించిన బీజేపీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి యాళ్ళ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కాకినాడ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి యాళ్ళ.రామ్మోహన్ రావు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట ప్రత్తిపాడు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి చిలుకూరు.రామ్ కుమార్ ఉన్నారు.శ్రీ సత్యదేవుని అనంతరం స్థానిక బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామర్స్ చిరంజీవి స్వగృహములో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా యాళ్ళ.రామ్మోహన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి ఎజెండా నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో యన్డీయే ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసిందని,దేశం కోసం,ధర్మం కోసం మరొక్కసారి మోడీ గారి నాయకత్వన్నీ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా కార్యదర్శి సత్య కృష్ణంరాజు,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిక్కిన విశ్వేశ్వర రావు,నీరుకొండ.వీరన్న చౌదరి, కామర్సు చిరంజీవి రావు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ,ట్రస్టు బోర్డు మెంబర్ సత్తిరాజు మరియు మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాథరావు,సూపరింటెండెంట్,గొల్లు.సత్యనారాయణ, అనకాపల్లి.ప్రసాద్,టెంపుల్ ఇన్ స్పెక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వామి,అమ్మవార్లను మెట్ల మార్గం ద్వారా కొండదిగువకు తోడ్కొని వచ్చి అనంతరం వెండి పల్లకిలో గ్రామోత్సవం నిర్వహించారు.

## మందకొడిగా టీచర్స్ ఎమ్మెల్సీపోలింగ్



విజయనగరం: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళి ఎన్నికల పరిశీలకులు, ఎనర్జీ ఐ అండ్ ఐ ప్రిన్సిపల్ కార్యదర్శి శుక్రవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని మహారాజా సంగీత కళాశాల్లో 68 నెంబరు పోలింగ్ కేంద్రంలో 707 ఓట్లు ఉన్నాయి. అయితే మందకొడిగాపోలింగ్ శాతం ఉందని గమనించి వెంటనే పోలింగ్ శాతం పెంచేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## అవినీతి లేని పాలన అందిస్తా

### వైయస్సార్ పార్టీ అభ్యర్థి కోలగట్ల వీరబద్రస్వామి



విజయనగరం : విజయనగరం అసంబ్లీ నియోజక వర్గం నుంచి వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన కోలగట్ల వీరబద్రస్వామి శుక్రవారం కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి ప్రచారం ప్రారంభించారు. కార్యకర్తల కోలా హలం మధ్య, మహిళలు దారిపొడుగునా హారతులు పట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిలేని పాలన అందిం చేందుకే పార్టీలోకి వచ్చానని, పట్టణంలో మహిళలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, నేను గెలిస్తే ఆ సమస్యను తీరుస్తానని..ఎల్ల వేళలా అందరికి అందుబాటులో ఉంటా మీ ఇబ్బంది నా దృష్టికి రాగానే స్పందిస్తానని హామీ ఇచ్చారు.

## సెక్స్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఓటమి మా ధ్యేయం : బందన నందీశ్వరి

యు: కొత్తపల్లి: కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో బంధన నందీశ్వరి శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని దేశం పార్టీకి నా భర్త స్వర్గీయ బందన రాంబాబు ఉప్పాడ గ్రామంలో అలాగే కొత్తపల్లి మండలం లో పార్టీకి వెలలేని సేవలందించారని సంవత్సరాల క్రితం వర్మ గెలుపుకు ఎంతగానో కృషి చేశారని కానీ వర్మ గెలిచిన తర్వాత ఏ రోజున ఆ విలువ చూపించలేదని చూపించక పోగా గ్రామ అభివృద్ధి కోసం ఏ రోజున వర్మ కృషి చేయలేదని అలాగే గతంలో మా మామగారు పంచాయతీ ప్రెసిడెంట్ గా విధులు నిర్వహించారు అదేవిధంగా నా భర్త గత పిల్లల్లో నేను పంచాయతీ సర్పంచ్ గా చేసినప్పటికీ శిలాఫలకాలపై పేరు కూడా కనిపించలేదని చెప్పుకొచ్చారు అభివృద్ధి చెయ్యని అలాగే అభ్యర్థికి ఎందుకు సపోర్ట్ చేయాలని తెలుగు ఉప్పాడ గ్రామ ప్రజలు మత్స్యకార నాయకులు సమావేశంలో వర్మ ని ఓడించడమే ధ్యేయంగా పెట్టుకుని బలమైన పార్టీ మరియు అభ్యర్థి, వైయస్సార్సీపి పార్టీకి మద్దతివ్వాలని మత్స్యకార నాయకులు, ప్రజలు వందన రాంబాబు కుటుంబ సభ్యులు సమక్షంలో నిర్ణయం తీసుకున్నామని బందన రాంబాబు తనయుడు బంధన సురేష్ తెలిపారు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమక్షంలో ఆ పార్టీ చేరుతామని తెలిపారు .

## మీమధ్యే ఉంటా..అభివృద్ధి చేస్తా...

### తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి గజపతిరాజు



విజయనగరం : ప్రజల ఆశీర్వాదంతో అఖండ మెజార్టీతో గెలిపించి శాసన సభకు పంపిస్తే ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో తీసుకుని వెళతానని విజయనగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి గజపతిరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణ పరిధిలోని 16, 17 వార్డుల్లో అదితి గజపతి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ప్రతీ ఇంటివద్ద హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. అదితి గజపతిరాజు ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబే రావాలన్నది రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందరికీ లబ్ధిచేకూరుస్తుండడంతో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో విజయనగరం నియోజకవర్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వం మరింతగా అభివృద్ధి చేస్తుందన్నారు. తన తండ్రి అశోక్ గజపతిరాజు, తన నామినేషన్‌కు వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తరలిరావడం ప్రజల్లో టిడిపి పట్ల ఉన్న నమ్మకాన్ని చాటిచెప్పిందన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజారంజక పాలన అందిస్తామన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నీతి, నిజాయితీవంతమైన పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, ఎస్ఎన్ఎం రాజు, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాథ్, డా.వి.ఎస్.ప్రసాద్, కర్రోతు వెంకటనర్సింగరావు, 16వ వార్డు కౌన్సిలర్ రౌతు పద్మ, 17వ వార్డు కౌన్సిలర్ ఆదుర్తి వాసుదేవరావు, పార్టీ నాయకులు రౌతు నర్సింహమూర్తి, గంటా పోలినాయుడు, ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, ఎస్‌కెఎం భాషా, మద్దాల ముత్యాలరావు, తోలాపి మోహన్, జమ్ము రాజు పాగిరి పైడిరాజు, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 70కుటుంబాలు వైయస్సాఆర్ పార్టీలోకి...

విజయనగరం : రాజకీయాలు మలినమౌతున్నాయి. వాటికి గౌరవం తేవాలి. అంటూ విజయనగరం అసంబ్లీ నియోజకవర్గ వైయస్సాఆర్ పార్టీ అభ్యర్థి కోలగట్ల వీరబద్రస్వామి అన్నారు. స్థానిక 36వ వార్డు, 9వ వార్డు లో దేశం పార్టీకి చెందిన అవనాపురాజు, మాజీ కౌన్సిలర్ అవనాపు లక్ష్మణరావు, కాళ్ళగోపితో పాటు 70 కుటటుంబాలు తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సాఆర్‌లో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీకండువాలు కప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా ఉన్న వారే రాజకీయాలకు అర్హులని, మనకు కష్టం..నష్టం వస్తే నాయకులకు చెపక్వుకునేందుకు అందుబాటులో ఉండే నాయకులనే ఎంచుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి క్రిందస్థాయి నేతల వరకు అవనీతి పాతుకుపోయిందని పరోక్షంగా తెలుగుదేశం పార్టీని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలోకి రాగానే మద్యపాన నిషేదం దశల వారిగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కంటుభుక్త తవిటిరాజు, జిల్లా విభాగపు అధ్యక్షులు కేదార శెట్టి సీతారామూర్తి (రాంపండు) జిల్లా ప్రధాన కార్దర్శి కనకల ప్రసాదరావు, నగవంశం పెద్దలు పాల్గొన్నారు.

## సాహితీ లోకం నుంచి నరసింహం మహాప్రస్థానం

విజయనగరం : గత నాలుగుదశాబ్దాలుగా వివిధ సాహిత్య ప్రక్రియల్లో లబ్ధప్రతిష్టుడైన భైరవభట్ల నరసింహం (77) అనారోగ్యకారణంగా శుక్రవారం కన్నుమూశారు. స్థానికవిజయభావన సామితీ మిత్ర సమాఖ్యకు 30 ఏళ్ళుగా అధ్యక్ష, కోశాధికారి బాధ్యతలతో అనేక సాహిత్య సేవలు ఒనర్చారు.మంచి చయిత..నటుడు అయిన వారి మృతిపట్ల అనేకమంది సంతాపంప్రకటించారు. సంస్థప్రధాన కార్యదర్శి డా.ఎ.గోపాలరావు, కార్యదద్శులు డాక్టర్ జక్కు రామకృష్ణ, పి.లక్ష్మణరావు, బిహెచ్.కె.బాబూరావు, సూర్యలక్ష్మి ప్రగాఢ సంతాపం తెలిపారు. భైరవభట్ల నరసింహం మృతి తెలుగు సాహితీరంగానికి తీరని లోటు అని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్,ష్ణ, ఉపాధ్యక్షులు క్రొవ్విడి శారదా ప్రసాద్, వెలమల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కాగుపాటి లక్ష్మీ కిరణం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన లేకున్నా వారి సాహితీ సేవలు చిరస్థాయిగా ఉంటా యని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భావోద్వేగానికి లోనైన వైసీపీ ఎంపీ అభ్యర్థి



శ్రీకాకుళం: ఎన్నికల నేపథ్యంలో పలాసలో నిర్వహించిన బహిరంగ సభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తినైనా తనకు టికెట్ ఇచ్చారంటూ కన్నీరు పెట్టుకున్నారు. నాలాంటి సామాన్యుడికి అవకాశం ఇచ్చిన జగన్ కు రుణపడి ఉంటానన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పారశాలకు కళావేదికను కట్టించిన పూర్వ విద్యార్థులు



భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు గ్రామం లో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 97-98 లో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాటశాల కు సుమారు రెండు లక్షల తో కళావేదికను నిర్మించారు.దానిని వారికీ విద్యాబుద్దులు నేర్పిన ఉపాద్యాయులు చే ప్రారంభోత్సవం చేయిం చారు.వారితో చదువుకున్న మిత్రుడు గందం రామారావు మరణంచడం తో ఆయన కుటుంభానికి ముప్పయి వేలు ఆర్ధిక సహాయం చేశారు. వారికి విధ్య నేర్పిన ఉపాధ్యా యులు బలబద్రుని. గోపాలరావు, వెంకటేశ్వరులు, ఇతర ఉపాధ్యాయులను సన్మానం చేసి జ్ఞాపికలు అందజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, పాటశాల ప్రదానోపాద్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం

అన్నవరం : తూ.గో.జిల్లా సమాజసేవే దైవ సేవగా భావించి ఏన్నో సేవాకర్యక్రమలు చేసిన చేస్తున్న బిజేపి ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి ఎమ్మేల్యే అభ్యర్ధి చిలుకూరి రామ్ కుమార్,కాకినాడ పార్లమేంట్ అభ్యర్థి యాళ్ళ.దొరబాబు కలసి మండల కేంద్రమైన శంఖవరంలో ప్రచారం నిమిత్తం పర్యటించారు.ఈ కర్యక్రమంలో వాళ్ళకు స్తానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ కర్యక్రమంలో ఎమ్మేల్యే అభ్యర్థి రామ్ కుమార్ మాట్లాడుతూ శంఖవరంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ఒకప్పుడు జిల్లాలోనే మొదటి స్ధానములో ఉండేదని అయితే స్దానిక నాయకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు ఏప్పుడు చూసిన వివాదాలలో నిలుస్తుంది తప్ప సరైన వైద్యం అందడంలేదని తాను ఈ ఏన్నికలలో విజయం సాదిస్తే ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని.అదేవిదంగా శంఖవరం నుండి పెద్ద మల్ల పురం వరకు రోడ్డు ఏన్నో ఏళ్ళుగా కలగానే మిగిలిపోతుంది అని దానిని త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగాకాకినాడ పార్లమెంటు అభ్యర్థి యాళ్ళ దొరబాబు మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న మోడీని మళ్లీ ప్రధానిగా ఎన్నుకోటానికి మహిళలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గతంలో ఏ ప్రధాని చేయని విధంగా మోడీ దేశంలోని మహిళలకు 7 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్, 10 కోట్ల మరుగుదొడ్లు నిర్మాణం,జన్ ధన్ ఖాతాలు. 9 కోట్ల మహిళలకు ముద్రా ఋణాలు,గర్భిణీ మహిళలకు 6 వేల ఆర్ధికసాయం, విధిగా ప్రతీ నెలా పరీక్షలు మరియు టీకాలు వంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్కిన వీస్వేస్వరావు.సూర్యనారాయణరాజు.రత్నాకుమారి.కో కన్వీనర్ దాకే కృష్ణరావు.మీడియా కన్వీనర్ పడాల. నాగు జిల్లాకార్యవర్గ సబ్యులు గంటా బాలుదొర.రాష్ట యువమోర్చా సబ్యులు వేంకన్నదొర.అద్దట్ర వరహాలబాబు.కర్రి దర్మరాజు. ఉటా సోమరాజు.గోర్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఎమ్మెల్యేల్ని అనర్హులుగా ప్రకటించాలి : కాంగ్రెస్



హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. పార్టీ ఫిరాయింపులపై దేశవ్యాప్తంగా పోరాటం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి వీరప్ప మొయిలీ నేతృత్వంలో కాంగ్రెస్ నేతల బృందం తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌ను రాజ్‌భవన్‌లో కలిసి ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు చెప్పిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హులుగా ప్రకటించాలని ఈ సందర్భంగా నేతలు గవర్నర్‌ను కోరారు. వారిపై అనర్హత వేటు వేసేలా సభాపతికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఏడు పేజీల వినతిపత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు.

**ఫిరాయింపులు బ్లడ్ క్యాన్సర్‌లాంటివి: మొయిలీ**

అంతకుముందు గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మొయిలీ భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయింపులు బ్లడ్ క్యాన్సర్‌లాంటిదని వ్యాఖ్యానించిన మొయిలీ.. వీటిని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహిస్తున్న ఫిరాయింపులపై జాతీయ స్థాయిలో చర్చ జరిగేలా పోరాటం చేస్తామన్నారు.

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టగానే ఇలాంటి పార్టీ ఫిరాయింపులపై న్యాయపరంగా ఉన్న లోపాలను సవరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు తమ శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు కుంతియా డిమాండ్ చేశారు.

**అక్రమ డబ్బుతో ఎమ్మెల్యేల కొనుగోలు: ఉత్తమ్**

సీఎం కేసీఆర్ అక్రమంగా సంపాదించిన సొమ్ముతో తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలను భయపెట్టి తెరాసలో చేర్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపుల వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా ఉన్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. పార్టీ మారే కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రకటన లేఖలు ప్రగతిభవన్‌లో టైప్ చేసి విడుదల చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులపై న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై రాష్ట్రపతి, లోక్‌పాల్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రం మొత్తం తమ చెప్పుచేతుల్లో ఉండాలని సీఎం కేసీఆర్ ఈవిధంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు.

## భోపాల్ బరిలో దిగ్విజయ్ : కమల్‌నాథ్

భోపాల్: కాంగ్రెస్ సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని తెలిపారు. భోపాల్‌లో శనివారం విలేకరులతో మాట్లాడిన ఆయన సుదీర్ఘ చర్చల అనంతరం దిగ్విజయ్ భోపాల్ నుంచి పోటీ చేయడానికి నిర్ణయించుకున్నారన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు వరకు జెట్ ఎయిర్‌వేస్ పలు విమాన సర్వీసుల రద్దు

ముంబయి: జెట్ ఎయిర్‌వేస్ శనివారం సంచలన నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ నెలాఖరు వరకు జెట్ ఎయిర్‌వేస్ 13 అంతర్జాతీయ విమాన సర్వీసులను రద్దు చేసింది. దీంతో పాటు మరో ఏడు విమానాలకు అద్దె చెల్లించక పోవడం వల్ల జెట్ ఎయిర్‌వేస్ ఆయా సర్వీసులను నిలిపివేసింది. ఢిల్లీ, ముంబయి నగరాల నుంచి వివిధ దేశాలకు రాకపోకలు సాగించే జెట్ ఎయిర్‌వేస్ విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. గత డిసెంబరు నెలలో ప్రారంభించిన పూణే - సింగపూర్, పూణే -అబుదాబీ విమాన సర్వీసులను జెట్ ఎయిర్‌వేస్ రద్దు చేసింది. దీంతో పాటు ముంబయి -మాంచెస్టర్ మార్గంలో విమానసర్వీసును కూడా నిలిపివేసింది. గతంలో రోజుకు 600 విమానసర్వీసులు నడిపేవారమని, ప్రస్థుతం కేవలం 119 విమానాలే నడుపుతున్నామని జెట్ ఎయిర్‌వేస్ వెల్లడించింది. ఢిల్లీ - అబుదాబీ, ఢిల్లీ -దమ్మమ్, ఢిల్లీ -ఢాకా, ఢిల్లీ -హాంకాంగ్, ఢిల్లీ- రియాద్ విమాన సర్వీసులను రద్దు చేశారు. బెంగళూరు నుంచి సింగపూర్ వెళ్లే విమాన సర్వీసులను కూడా రద్దు చేశారు. ముంబయి నుంచి అబుదాబీ, బహ్రెయిన్, దమ్మమ్, విమాన సర్వీసులను కూడా ఏప్రిల్ 30వతేదీ వరకు రద్దు చేశారు. ఢిల్లీ, ముంబయి, ఖాట్మండు, బ్యాంకాక్, దోహ, కువైట్, సింగపూర్ విమాన సర్వీసుల సంఖ్యను జెట్ ఎయిర్‌వేస్ తగ్గించింది.

## నా తండ్రి మృతిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు



హైదరాబాద్: తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి మరణంపై సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన కుమార్తె ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు సైబరాబాద్ సీపీ సజ్జనార్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. తన తండ్రిని చులకన చేసే కుట్రతో ఈ అసత్య ప్రచారం కొనసాగిస్తున్నారంటూ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సజ్జనార్‌ను ఆమె కోరారు.వైఎస్ వివేకా హత్య కేసులో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలంటూ సునీత ఎన్నికల సంఘాన్ని కోరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇటీవల ఆమె ఏపీ ఎన్నికల సంఘం అధికారులతో పాటు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు.

## మోదీ బయోపిక్ విడుదల ఆపండి

పూణె (మహారాష్ట్ర): ప్రధాని నరేంద్రమోదీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం పీఎం నరేంద్రమోదీ. అయితే ఈ సినిమా ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంది. ఏప్రిల్ 5న విడుదల కానున్న ఈ సినిమా విడుదలను నిలిపివేయాలని పూణె జిల్లా కలెక్టర్ నావల్ కిశోర్ రామ్‌కు ఎన్‌సీపీ నేతలు ఫిర్యాదు చేశారు. సాధారణ ఎన్నికలకు వారం రోజుల ముందు మోదీ బయోపిక్‌ను విడుదల చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అవుతుందని నేతలు ఆరోపించారు. పీఎం నరేంద్రమోదీ పేరుతో పోస్టర్లు అంటించడం వల్ల ఓటర్లు ప్రభావితం అయ్యే అవకాశముందని ఎన్సీపీ నాయకుడు బాబాసాహెబ్ పాటిల్ అన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్, మహారాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు సినిమా విడుదల ఆపాలని ఎన్సీపీ నాయకులు లేఖ రాశారు. చిత్రం విడుదల ఆపాలని పూణె నగరంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఒకవేళ థియేటర్ల యజమానులు సినిమాని పూణెలో విడుదల చేస్తే, తరువాత జరిగే పరిణామాలకు తమది బాధ్యత కాదని ఎన్సీపీ నాయకుడు పాటిల్ హెచ్చరించారు. వివేక్ ఒబెరాయ్ ముఖ్య భూమిక పోషించిన ఈ చిత్రానికి ఒమునాగ్ కుమార్ దర్శకత్వం వహించారు. బొమన్ ఇరానీ, మనోజ్ జోషీ, ప్రశాంత్ నారాయణన్, జరీనా వాహబ్, బార్ఖా సెంగుప్త, అంజన్ శ్రీవాస్తవ.. తదితరులు ఈ సినిమాలో నటించారు.

# గంటా.. చీకటి ఒప్పందాలు మానుకోవాలి

- సామరస్యమైన పోటీకి సిద్ధపడు
- గంటా మోసపూరిత ప్రలోభాలకు గురికావద్దు
- 38వ వార్డులో కార్యాలయాన్ని ప్రారంభించిన వైకాపా అభ్యర్థి కేకే రాజు



విశాఖ సిటీః ఓటమెరుగని నాయకుడిగా రూరల్ ప్రాంతాల్లో చక్రం తిప్పిన గంటా శ్రీనివాసరావు మంత్రి హెూదాను పక్కనబెట్టి విలువలు లేని రాజకీయాలు చేస్తూ ఉత్తర నియోజకవర్గంలో గెలుపే ధ్యేయంగా పలు చీకటి ఒప్పందాలకు మంత్రి గంటా పాల్పడుతున్నారని ఉత్తర నియోజవర్గ వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి కేకే రాజు హెచ్చరించారు. శనివారం నియోజకవర్గంలోని 38వ వార్డులో వార్డు అధ్యక్షుడు బొడ్డు ఎర్రినాయుడు ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని కేకేరాజు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పలువురు మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో వైకాపాలో చేరారు. కార్యక్రమం తరువాత కేకే రాజు మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన మంత్రి గంటా శ్రీనివాసరావు ఎన్నికల కమిషన్ ఆదేశాలను యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని, నియోజక వర్గంలోని పలు అనుబంధ సంఘాలకు, కమిటీలకు, యువకులకు డబ్బు ఎర చూపిస్తూ రాత్రి వేళల్లో చీకటి ఒప్పందాలు చేస్తున్నారని కేకే రాజు ఆరోపించారు. రూరల్ ప్రాంతాల్లో గంటా శ్రీనివాసరావు విలువలు లేని రాజకీయాలు చేస్తూ దఫాకు ఒక నియోజకవర్గాన్ని ఎన్నుకుని రూరల్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఎన్నుకోబడ్డారని, నగరంలో విద్యావేత్తలు, మేధావుల మధ్య అదే పంథాను కొనసాగించాలంటే ప్రజలు అమాయకులు కారని, సరైన సమయంలో గంటాకు గుణపాఠం చెప్పడం ఖాయమని కేకే రాజు ఎద్దేవా చేశారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి సామరస్యమైన పోటీని ఎదుర్కోవాలే తప్ప అధికారాన్ని దుర్వినియోగం చేయరాదని కేకే రాజు అన్నారు. ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా రానున్నది రాజన్న రాజ్యమేనని, జగనన్న ముఖ్యమంత్రి అవటం ఖాయమని, నవరత్నాల సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధిలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం అవుతుందని కేకే రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు గంటా అనుచరుల తీరును తిప్పి కొట్టాలని కేకే రాజు ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొడ్డేటి ఎర్రినాయుడు కుటుంబ సభ్యులు, వార్డులోని సీనియర్ నాయకులు గుల్లేపల్లి చంద్రమౌళి, రవికుమార్, పలు అనుబంధ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు కమల కుమారి,



# శ్రీచరణులను కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఎన్నికల అభ్యర్థులు





విశాఖపట్నంః జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని అనకాపల్లి వై.ఎస్. ఆర్.సి.పి పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న డా. వెంకట సత్యవతి, తెలుగుదేశం తరపున విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా పోటీచేస్తున్న గంటా శ్రీనివాసరావు, మరియు పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి శాసనసభ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి, శ్రీ మేథాదక్షిణామూర్తికి, శ్రీ దాసాంజనేయస్వామివారికి మరియు శ్రీ వల్లీదేవసేనసహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి బాలస్వామి పాల్గొన్నారు.

# టిడిపి గూటికి వైకాపా శ్రేణులు

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వస్తున్నారు .. టీడీపీ అభివృద్ధికే ప్రజలు పట్టం కడుతున్నారు**

**ఎం.పి. అభ్యర్థి భరత్ ,ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు**



గాజువాక : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నేతలంతా తమ పార్టీలోనికి వస్తున్నారని విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గం అభ్యర్థి మితుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. శనివారం గాజువాక 60 వార్డు వైసిపి అధ్యక్షులు ఉరుకూటి వెంకట అప్పారావు యాదవ్ అధ్వర్యంలో సుమారు 100 మంది వైకాపా కార్యకర్తలు టిడిపిలో చేరారు. గాజువాక కుంచమాంబ ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పి. అభ్యర్థి భరత్ ,ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావులు పార్టీలో చేరిన వారిని పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భరత్, పల్లా శ్రీనివాసరావులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చేసిన అబివృద్దే తెలుగుదేశం పార్టీకి పట్టం కడుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల జీవితలలో వెలుగులునింపిన వ్యక్తి చంద్రబాబు అని అందువల్ల టిడిపి అధికారాన్ని చేజిక్కించుకోవటం తథ్యం అని అన్నారు.గత ఎన్నికలలో ఇచ్చిన హమీలను నెరవేర్చడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని,అలాగే గాజువాక నియోజక వర్గంలోకూడా ఇచ్చిన హమీలలో 90శాతం నెరవేర్చగలిగామని అన్నారు .ఈ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలందరూ టిడిపి పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన ఉరుకూటి వెంకటఅప్పారావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అబివృద్ది టిడిపి తోనే సాద్యమని, చంద్రబాబు నాయుడు యొక్క పరిపాలనా విధానం,సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై టిడిపిలో చేరడం జరిగిందని, పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు ,వియ్యపు చంద్రరావు, ఉరుకూటి వరుణ్ యాదవ్,ఉరుకూటి భరణి, గొలగాని శ్రావణ్, ఉరుకూటి తేజ, గొలగాని నాని తదితరులు పాల్గున్నారు.



దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి గంపల గిరిధర్ ఆధ్వర్యంలో జగదాంబ పార్టీ కార్యాలయం వద్ద యువతులు చేరారు. పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేసేంత వరకు అందరు కలిసి శ్రమిస్తామని, ఆ పార్టీ విజయానికి అందరూ కృషి చేస్తామని కార్యకర్తలు హామీ ఇచ్చారు. దేశానికి యువ నాయకుడి పరిపాలన ఎంతైనా అవసరమని, ఇప్పటివరకు పాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని అన్నారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్, జనసేన అభ్యర్థి గిరిధర్‌కు ఓటు వేసి గెలిపిద్దామని అన్నారు.

# అధికార ప్రభుత్వం దాష్టీకానికి చరమగీతం పాడండి

**వైఎస్ఆర్ సీపీ ఎన్ఆర్ఐ వింగ్ ఆధ్వర్యంలో బస్ యాత్ర ప్రారంభం**



విశాఖపట్నంః అధికార ప్రభుత్వం దాష్టీకానికి చరమగీతం పాడాలని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆ పార్టీ ఎన్ఆర్ఐ వింగ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న బస్ర నుఆయన ఎంవీపీ కాలనీ డబుల్ రోడ్డులో ఉన్న ఎంవీపీ పార్టీ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ఆయన, వైఎస్ హయాంలో చేపట్టిన పథకాల అమలుతో పాటు, పార్టీ జాతీయ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజల్లోకి తీసుకెళుతున్న నవరత్నాల అవశ్యకతను ఈ బస్సుయాత్రద్వారా తెలియజేస్తారన్నారు. విశాఖ నుంచి బయలుదేరే ఈ ప్రచారవాహనం విజయనగరం, శ్రీకాకుళం లో అన్ని నియోజకవర్గాల్లో నవరత్నాల ప్రాముఖ్యతను వివరిస్తుందన్నారు. గ్లోబల్ ఎన్ఆర్ఐ కన్వీనర్ మేడపాటి వెంకట్ మాట్లాడుతూ పార్టీ మద్దతుదారులు, ఐటీ నిపుణులు ఇందులో భాగస్వాములయ్యారు. ఆంధ్రప్రదేశ్లో 6 రూట్లలో మూడుచొప్పున ప్రచార వాహనాలు పది హేను రోజుల చొప్పున ఈ ప్రచారం చేస్తాయన్నారు. త్వరలో విశాఖనుంచి మరో వాహనం నగర పరిధిలో ప్రచారం చేయనుందన్నారు. 15రోజుల పాటు ఉదయం 9గం.లనుంచి సాయంత్రం 5గం.ల వరకూ ఈ ప్రచారం జరుగుతుందన్నారు. విద్యావంతుల్లో ప్రేరణ కలిగించి వైఎస్ ఆర్ కాంగ్రెస్ హయాంలో జరగబోవు పలు అభివృద్ధి పై వారితో చర్చించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నగర అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బి.కాంతారావు తో పాటు యునైటెడ్ స్టేట్స్ కన్వీనర్ పి.రత్నాకర్, యునైటెడ్ కింగ్డమ్ కన్వీనర్ శివకుమార్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రతినిధి గోపీనాథ్ , ప్రతాప్ తో పాటు కువైట్, ఆస్ట్రేలియా, యూఏఈ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ పై అవగాహన అవసరం

**నగర డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రవీంద్రనాథ్ బాబు**

ఎన్ని కల కోడ్ అమలులో ఉన్నందున సిటీ పోలీస్ కమీషనరేట్ పరిదిలో అభ్యర్థులతో పాటు నారి అనుచరులకు ,కార్యకర్తలకు మరియు పార్టీ శ్రేణులకు ఎన్నికల కోడ్ పై అవగాహన అవసరమని నగర డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, ఎం.రవీంద్రనాథ్ బాబు, తెలియజేశారు.

ఎన్నికల నేపద్యంలో ప్రజలు సైతం కొన్ని జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని , సామాన్యులు పరిమితికి మించి నగదు , బహుమానాలను తీసుకువెళ్ళవలసి వస్తే వాటి సంభందించి తగిన ఆదార పత్రాల తో తీసుకువెళ్ళాలని తెలిపారు.

రౌడీ షీటర్లు , సెలస్తులపై ఇప్పటిక బైండోవర్ చేసాం , బైండోవర్ కేసు నమోదు అయి ఉన్న రౌడీషీటర్లు ఎన్ని కల నిబంధనలను ఉల్లంఘించిన యెడల వారిపై ఖచ్చితముగా అపరాధ రుసుమును విదించి తగు చర్యలు తీసుకోనుట జరుగును .

ప్రచారాలు చేసుకోవాలి. కానీ ప్రజలను ప్రలోభాలకు గురిచేయకూడదు. ఈ విషయాన్ని నాయకులు కార్యకర్తలకు వివరించి ప్రజలు ప్రశాంతంగా ఓటు వేసేందుకు సహకరించాలి . సభలు సమావేశాల కోసం ముందుగా పోలీసుల మరియు రిటర్నింగ్ అధికారుల అనుమతులు తీసుకోవాలి . అనుమతులు లేకుండా ప్రచారాలు, సభలు , సమావేశాలు నిర్వహించడానికి వీలులేదు.

ఎన్నికల నేపద్యం లో నగరం లో పోలీసు బందోబస్తు అధికంగా ఉంటుంది . ఫ్లయింగ్ స్క్వాడు స్టాడేక్స్ సర్వేలెన్స్ టీం లు ,ఎన్ని కల నియమావళి పర్యవేక్షణా బృందం , ఎన్ని కల వ్యయ పరిశీలనా బృందం . సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బృందాలతో నిరంతరం నిఘా చేపట్టడం జరుగుతున్నది .

ఎన్నికల సమయంలో ప్రజలు ఏమైనా ఇబ్బందులకు గురిఅవుతున్నా , ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు లేదా బహుమానాలను పంపిణీ చేస్తున్నా . మద్యం పంపిణీ చేస్తున్నా , ఇతర ప్రలోభాలకు గురిచేస్తున్నారని అనుమానం వచ్చినా వెంటనే డయల్-100కు తెలియ జేయవలసినదిగా కోరుచున్నాము ,



31వ వార్డు రైల్వే న్యూకాలనీలో ఏర్పాటు చేసిన మైనారిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పేడాడ రమణి కుమారి పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి హైదర్ సింకా ఈ నెల 25న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు అబ్దుల్ మునీర్, మహబూబ్ షరీఫ్, అహ్మద్ ఆలీ ఖాన్, అహ్మద్ ఆలీ, నూర్ అహ్మద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో పునీతులవుదాం



విశాఖపట్నంః ప్రజాసేవలో నిస్వార్థ పరంగా సేవ చేసి ప్రజాసేవలో పునీతులవుదాం అంటూ జనసేన విశాఖ ఎంపి అభ్యర్థి లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు . ఈమేరకు జీవీఎంసీ 39వ వార్డు పరిది గాంధీ నగర్ వద్ద జనసేన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పసుపులెట్టి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యలయాన్ని శనివారం ఉదయం ఆయన ప్రారంబించారు . ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకున్నాయని తమ స్వార్థం తప్పితే ఇటు ప్రజల ప్రయోజనాల గురించి పట్టించుకున్న నాధుడే లేడని ధ్వజమెత్తిన ఆయన నిస్వార్థ పరునిగా ప్రజలకు చేయాలన్న లక్షంతో ముందుకొచ్చినా జన సేనాని గెలిపించే బాద్యత మనందరిపై ఉందని నాతో పాటుగా మీరు జనసేన గెలుపుకి అహర్నిశలు కృషి చేద్దామని కోరారు .

## ఆ విషయం బీసీసీఐయే చెప్పాలి : స్టీవ్ స్మిత్

జైపూర్: ఐపీఎల్‌లో గతేడాది తనని ఎందుకు ఆడనివ్వలేదో బీసీసీఐయే సమాధానం చెప్పాలని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్, రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు స్టీవ్‌స్మిత్ అన్నాడు. 2018 మార్చిలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో బాల్‌టాంపరింగ్‌కు పాల్పడిన ఆసీస్ ఆటగాళ్లు స్టీవ్‌స్మిత్, డేవిడ్‌వార్నర్‌లపై ఐసీసీ ఏడాది పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీసీఐ కూడా స్వచ్ఛందంగా వీరిని నిషేధించడంతో గత సీజన్‌లో వీరు ఐపీఎల్ మ్యాచులు ఆడలేదు. శుక్రవారం రాజస్థాన్ రాయల్స్ తరఫున జెర్సీ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న స్మిత్ పై వ్యాఖ్యలు చేశాడు. మార్చి 29న అంతర్జాతీయ మ్యాచుల నిషేధం పూర్తవుతున్న సందర్భంగా ఈసారి ఐపీఎల్‌లో పాల్గొనేందుకు స్మిత్ తిరిగి రాజస్థాన్ జట్టులో చేరాడు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com